DATE: 30-07-2022 RNI NO : TELTEL/2021/81092

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 105

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

శనివారం 30 జూలై, 2022



నందనంలో నీరా ఉత్పత్తి కేంద్రం శంకుస్థాపనచేసిన మంత్రి శ్రీనివాస్ గౌడ్ 5లో



భారత్‌లో తొలి బులియన్ ఎక్ఛేంజ్ ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 5లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



## కేసీఆర్‌తో అఖిలేశ్ యాదవ్ భేటీ

### తాజా రాజకీయాలపై రెండు గంటలపాటు చర్చ

### ఈడీ దర్యాప్తులపై ఇరువురిమధ్య చర్చలు!!

న్యూఢిల్లీ,జూలై29: ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం కేసీఆర్ బిజీబిజీగా గడుపుతున్నారు. ఢిల్లీ టూర్‌లో భాగంగా ఆయన.. సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ తో భేటీ అయ్యారు. బాబాయ్ శివపాల్ యాదవ్ తో కలిసి అఖిలేష్ కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు. ఇరువురు నేతలకు ముఖ్యమంత్రి బొకే ఇచ్చి స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్, అఖిలేష్ సమావేశం దాదాపు 2 గంటల పాటు కొనసాగింది. దేశంలో తాజా రాజకీయ పరిణామాలపై ముగ్గురు నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వాన్ని టా÷–గ్గ÷ట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పలువురు విపక్ష నేతలతో భేటీ మిగతా 2లో..



# భారీ వర్షం

## హైదరాబాద్ నగరాన్ని ముంచెత్తిన వర్షం

### ఉరుములు, మెరుపులతో దంచికొట్టిన వాన

### ఎరులైన దారులు.. ఉప్పొంగిన నాలాలు

### పలు ప్రాంతాలు మరోమారు జలమయం

### పలుచోట్ల నేలకూలిన చెట్లు, విద్యుత్తు స్తంభాలు

హైదరాబాద్,జూలై29: హైదరాబాద్‌లో శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వర్షం దంచి కొట్టింది. ఒక్కసారిగా సాయంత్రం వాతావరణం మారిపోయింది. ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. యూసుఫ్‌గూడలో ఓ గల్లీలో రిపేర్ సెంటర్‌లోని వాషింగ్ మిషన్ నీటిలో కొట్టుకుపోయింది. దాన్ని ఆపేందుకు ఆ వ్యక్తి చాలా ప్రయత్నించాడు. వాటర్‌లో అది కొట్టుకుపోతుండగా.. పట్టుకునేందుకు శ్రమించినా.. ఫలితం దక్కలేదు. నీటి ప్రవాహం చాలా వేగంగా రావడంతో... ఆ వాషింగ్ మిషన్ నీటిలో కొట్టుకుపోయింది. మరోవైపు పంజాగుట్టలో వర్షం కారణంగా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనాలు కి.మీటర్ల మేర నిలిచిపోయాయి. అందులో అంబులెన్స్ సైతం ఉండిపోయింది. ఒక్కసారిగా భారీ వర్షంతో హైదరాబాద్ నగరం అతలకుతలం అయింది. వాహనదారులు, ప్రయాణికులు, నగరవాసులు అందరూ... తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హైదరాబాద్ మహానగరాన్ని వర్షం వీడడం లేదు. మళ్లీ దంచికొడుతుండడంతో గ్రేటర్ వాసులు విలవిల్లాడుతున్నారు. ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, సరూర్‌నగర్, కూకట్‌పల్లి, గాజులరామారం, నిజాంపేట్, చింతల్, జీడిమెట్ల, నాంపల్లి, మణికొండ, షేక్‌పేట్‌లో భారీ వర్షం కురిసింది. శుక్రవారం ఉదయం నుంచి పలు ప్రాంతాల్లో మేఘాలు కమ్ముకోవడంతో మోస్తారు నుంచి భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ భావించింది. అయితే మధ్యాహ్నం 3 గంటల వరకు ఎండ కనిపించింది. మిగతా 2లో..

### నోరు జారాను..

## క్షమించండి

### రాష్ట్రపతి ముర్ముకు అధీర్ లేఖ

- తనపై ఉగ్రవాద ముద్రవేసి అరెస్ట్ చేసే కుట్ర
- బీజేపీపై ఘాటు విమర్శలు చేసిన కాంగ్రెస్ నేత



న్యూఢిల్లీ,జూలై29: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును 'రాష్ట్రపత్ని' అంటూ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి క్షమాపణలు చెప్పారు. రాష్ట్రపతికి శుక్రవారంనాడు ఈ మేరకు ఆయన లేఖ రాశారు. మీరు చేపట్టిన అత్యున్నత పదవి గురించి చెప్పాలనుకుని పొరపాటున నోరుజారానని, మిగతా 2లో..

### పాలమూరు లిఫ్ట్ పనుల్లో

## ఘోరప్రమాదం

- క్రేన్ వైర్ తెగిపడి ఐదుగురు కార్మికుల దుర్మరణం
- రాత్రికిరాత్రే మృతదేహాలు ఉస్మానియాకు తరలింపు
- ఘటనాస్థలిని పరిశీలించిన అధికారుల బృందం
- మృతుల కుటుంబాలను ఆదుకోవాలన్న బండి, రేవంత్



నాగర్‌కర్నూలు,జూలై29: జిల్లాలోని పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనుల్లో విషాదం నెలకొంది. కొల్లాపూర్ మండలం రేగమనగడ్డ దగ్గర జరుగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనుల్లో జరిగిన ప్రమాదంలో మిగతా 2లో..



### అవినీతిలో కూరుకుపోయిన

## టీఆర్ఎస్ ప్రభుత్వం

- విమర్శలు, ఎదురుదాడితో తప్పించుకునే యత్నం
- టీఆర్ఎస్ నేతల్లో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది
- తెలంగాణలో బీజేపీ బలోపేతం అవుతోంది
- కార్యకర్తలతో కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా
- పాతబస్తీకి మెట్రో ఎందుకు విస్తరించలే
- అభివృద్ధిని అడ్డుకుంటున్న వారికి బుద్ధి చెప్పలి 2లో
- భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న సింధియా

### సంకుచిత రాజకీయాల కోసమే

## ఐటీఐఆర్ రద్దు


### బీజేపీ డీఎన్ఏలో అసత్యాలు, అవాస్తవాలు

- తెలంగాణకు శనిలా పట్టిన మోడీ
- ఘాటుగా విమర్శించిన మంత్రి కేటీఆర్
- మోడీ అసమర్థత వల్లే దేశంయంగా బొగ్గు కొరత
- మరోమారు ట్విట్టర్ వేదికగా కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,జూలై29: సకుంచిత రాజకీయాల కోసమే కేంద్రం ఐటీఐఆర్ రద్దు చేసిందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. ఐటీఐఆర్ స్థాయిలో రాష్ట్రానికి పలు ప్రాజెక్టులను మంజూరు చేశామని పార్లమెంట్‌లో నిస్సిగ్గుగా అబద్దాలు చెప్పి దేశ ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. హైదరాబాద్ ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశామని తాజాగా పార్లమెంట్‌లో కేంద్ర ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ చేసిన ప్రకటనను కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. బీజేపీ డీఎన్ఏలో నిండి ఉన్న అసత్యాలు, అవాస్తవాలు, పచ్చి అబద్ధాలను ఎప్పటిలాగే అలవోకగా కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వల్లె వేశారని కేటీఆర్ విమర్శించారు. మిగతా 2లో..

## ప్రజానాడి




### భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న చంద్రబాబు

- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహణ
- స్వామి తీర్థప్రసాదలు అందించి ఆశీర్వదించిన పండితులు
- చంద్రబాబుతో భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య భేటీ
- వరదముప్పును గుర్తించి కరకట్టను నిర్మించాం
- శాశ్వత ప్రాతిపదికన ఆలోచించామన్న బాబు

భద్రాద్రి కొత్తగూడెం,జూలై29: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు ఆలయ అర్చకులు, ఈఓ శివాజీ ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. నాడు సమైక్య రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాలో శ్రీ సీతారాముల కల్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. దాదాపు 19 సంవత్సరాల తర్వాత టీడీపీ అధినేత మిగతా 2లో..



### గూడూరు ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

#### 36మంది విద్యార్థులకు అస్వస్థత

మహబూబాబాద్,జూలై 29: బాసర ట్రిపుల్ ఐటీలో ఫుడ్ పాయిజన్ ఘటన మరవకముందే మహబూబాబాద్ జిల్లాలో అటువంటి ఘటనే చోటుచేసుకుంది. గూడూరులోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో 36 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో నలుగురు విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురైనట్లు సమాచారం. విద్యార్థులను మిగతా 2లో..

# కేసీఆర్‌తో అఖిలేశ్ యాదవ్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

అవుతున్నారు. గతంలో ఢిల్లీ పర్యటన సందర్భంగా పలువురు రాజకీయ, ఇతర ప్రముఖులతో భేటీ అయ్యారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల అప్పట్లో ఢిల్లీ పర్యటనను మధ్యలోనే ముగించుకుని హైదరాబాద్ వచ్చారు. అయితే వీరిద్దరి మధ్య జాతీయ రాజకీయాలతో పాటు ఇటీవల బీజేపీయేతర ప్రభుత్వాలు, పార్టీలకు చెందిన నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు జరుపుతున్న దాడుల విషయంలో ప్రధానంగా చర్చ జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఢిల్లీ మంత్రి సత్యేందర్ జైన్పై ఇప్పటికే ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. పశ్చిమబెంగాల్ మాజీ మంత్రి పార్థ ఛటర్జీ, అర్పిత నివాసాలపై దాడులు నిర్వహించింది. అంతే కాకుండా ఎన్సీపీ అధినేత శరద్ పవార్, శివసేన సీనియర్ నేత సంజయ్ రావుత్, జమ్మూ కశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లాకు దర్యాప్తు సంస్థలు నోటీసులు జారీ చేయడం వంటి అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. పార్లమెంట్‌లో సోనియా గాంధీని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు వరుసగా మూడు రోజుల పాటు విచారించడం, పశ్చిమ బెంగాల్ మంత్రి పార్థ ఛటర్జీ, ఛటర్జీ నివాసాలపై దాడులు సాగించడం వంటి పరిణామాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల ప్రారంభంలో బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, అరవింద్ ఎంకే స్టాలిన్, తేజస్వి యాదవ్, శరద్ పవార్లతో సహా అనేక మంది ప్రతిపక్ష నాయకులతో మాట్లాడారు. రాజకీయాల గురించి ఇటీవల వివిధ రాష్ట్రాల్లో పర్యటించిన సంగతి తెలిసిందే. అయితే కేసీఆర్.. ప్రతిపక్ష నేతలపై కేంద్రం ఉద్దేశపూర్వకంగానే దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోందనే అంశంలో విపక్షాల మధ్య ఐక్యత తీసుకువచ్చి ఓ కార్యాచరణను రూపొందించబోతున్నారా? అనే కోణంలో చాలామంది



చర్చించుకుంటున్నారు. ఢిల్లీకి వెళ్లిన కేసీఆర్ తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతారనే లీకులు వచ్చాయి. కానీ, అలాంటిదేమి జరగలేదు. హస్తినకు వెళ్లి నాలుగు రోజులు అవుతున్నా కేసీఆర్ ఇంటిని వీడి బయటకు రావడం లేదని, అసలు ఆయన ఢిల్లీలో ఏం చేస్తున్నారనే విమర్శలూ వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రానికి రావాల్సిన రుణాల విషయంలో పలువురితో సమీక్షలు నిర్వహిస్తున్నారనే టాక్ వినిపించినా శుక్రవారం కేసీఆర్ టూర్లో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. అఖిలేష్ యాదవ్ కేసీఆర్ను కలవడంతో రాజకీయాల్లో వేడి పెరిగింది.

## నోరు జారాను..
# క్షమించండి

మొదటిపేజీ తరువాయి..

ఇందుకు తాను చింతిస్తున్నానని ఆ లేఖలో అధీర్ పేర్కొన్నారు. పొరపాటున నోరు జారానని, తన క్షమాపణల్ని అంగీకరించాలని కోరుతూ లేఖ రాశారు. అంతకుముందు.. భాజపా నేతలపై విమర్శలు చేశారు ఉగ్రవాద నిరోధక చట్టం కింద భాజపా నేతలు తనను అరెస్ట్ చేసే క్షణం కోసం ఎదురుచూస్తున్నానని అన్నారు. కేంద్రం గిరిజనులకు వ్యతిరేకంగా పనిచేస్తోందని ధ్వజమెత్తారు. తనపై భాజపా తీవ్రవాది ముద్ర వేసి ఉగ్రవాద నిరోధక చట్టం కింద అరెస్ట్ చేసే సమయం కోసం ఎదురుచూస్తున్నానని అన్నారు. 'గిరిజనులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ దేశంలో జరుగుతున్న కొన్ని హత్యలకు వెనుక కారణాలను కప్పిపుచ్చుతున్నారు. సోనియా గాంధీ హయాంలో రూపొందించిన చట్టాలను మార్చేస్తున్నారు. గిరిజనులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని అధీర్ వ్యాఖ్యానించారు.

కాగా, ద్రౌపది ముర్మును 'రాష్ట్రపత్ని' అంటూ అధీర్ రంజన్ సంబోధించడంతో పార్లమెంటు ఉభయసభలూ అట్టుడికాయి. పొరపాటున నోరిజారినట్టు అధీర్ రంజన్ వివరణ ఇవ్వగా, సోనియాగాంధీ క్షమాపణలు చెప్పాలని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ డిమాండ్ చేశారు. పేద కుటుంబానికి చెందిన గిరిజన మహిళ చరిత్ర సృష్టించడాన్ని కాంగ్రెస్ నిరంతరం తక్కువ చేసి మాట్లాడుతోందని ఆమె విమర్శించారు. అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న రాష్ట్రపతిని అవమానించేందుకు సోనియా అనుమతినిచ్చారని, ఒక పేద మహిళను అవమానించేందుకు ఆమె ప్రేరేపించారని, ప్రతి భారతీయ పౌరుడిని అవమానించేందుకు వీలు కల్పించారని స్మృతిఇరానీ వేలెత్తి చూపించి మాట్లాడడం సోనియాకు ఆగ్రహం తెప్పించింది. ఓ దశలో మీరు నాతో మాట్లాడకండి అంటూ స్మృతి ఇరానీని ఉద్దేశించి సోనియా అన్నారు. సోనియాను క్రూరంగా వేళాకోళం చేయడం, మాటలతో దాడిచేయడం, భౌతికంగా బెదిరించడం బీజేపీ ఎంపీల మూక మనస్తత్వానికి నిదర్శనమని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ అన్నారు. ఈ క్రమంలో అధీర్ రంజన్ శుక్రవారంనాడు నేరుగా రాష్ట్రపతికి క్షమాపణ లేఖ రాశారు. దీంతో ఈ వివాదం సద్దుమణిగే అవకాశం కనిపిస్తోంది.

# భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

ఆ తర్వాత 4 గంటల నుంచి భాగ్యనగరంలో పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ఉద్యోగులు ఇంటికి వెళ్తున సమయంలో వర్షం పడుతుండడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గంటల తరబడి రోడ్లపై నరకయాతన అనుభవిస్తున్నారు. మరోవైపు ఇప్పటికే తెలంగాణను వర్షాలుముంచెత్తాయి. రిజర్వాయర్లు జలకళను సంతరించుకున్నాయి. చెరువులు, వాగులు పొంగి బాల్‌నగర్‌లో 5, అల్వాల్‌లో 4.8సె.మీ. వర్షపాతం నమోదైంది. మరో గంట పాటు హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో జీహెచ్ఎంసీ కమిషనర్ (ఉఊఓఅ అనీపపతిబబతినీని।స) డిజాస్టర్ బృందాలను అప్రమత్తం చేశారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ హెచ్చరించింది. అవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించింది. భారీ వర్షాలు కురిస్తే జీహెచ్ఎంసీ సహాయ కేంద్రాలు మూగబోతుంటాయని, పౌరులు ఫోన్



ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. మూసీనది పరివాహక ప్రాంతాలు నీట మునిగాయి. నదిని ఆనుకుని ఉన్న కాలనీల లోని ఇళ్లలోని నీరు ప్రవేశించాయి. హైదరాబాద్ మహానగరాన్ని వర్షం వీడేలా కనిపించడం లేదు. నిన్న, మొన్న కాస్త వెల్లడించినా.. తిరిగి శుక్రవారం మధ్యాహ్నం నుంచి ముసురు కమ్మేసింది. కాసేపటికే వర్షం కురవడంతో రోడ్లపై ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయింది. భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. నేరేడ్‌మెట్‌లో 7.3 సెంటీమీటర్లు, మల్కాజ్‌గిరిలో 5.1, చేస్తే స్పందించడం లేదన్న విమర్శలు శుక్రవారం వినిపించాయి. భారీ వర్షం కారణంగా ముంపు సమస్య ఏర్పడిందని కాలనీలు, బస్తీల నుంచి పెద్దఎత్తున ఫోన్ చేస్తే.. కనీస స్పందన కొరవడిందని పౌరులు వాపోతున్నారు. ఫోన్‌కు సమాధానం ఇవ్వకపోవడంతోపాటు వరద ప్రాంతాల్లో చర్యలు చేపట్టలేదని చెబుతున్నారు. శుక్రవారం వర్షం కారణంగా 206 ప్రాంతాల్లో నీరు నిలవగా.. 14 చోట్ల చెట్లు పడిపోయాయి.

## పాలమూరు లిఫ్ట్ పనుల్లో
# ఘోరప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఐదుగురు కూలీలు మరణించారు. క్రేన్ సాయంతో పంప్ హౌస్ లోకి దిగుతుండగా వైర్ తెగిపోవడంతో ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతిచెందగా, ఒకరు తీవ్ర గాయాల పాలయ్యారు. గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాలను రాత్రే హైదరాబాద్ ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఉస్మానియా ఫోరెన్సిక్ వైద్య బృందం అభిజిత్ నేతృత్వంలో ఐదుగురు కార్మికుల మృతదేహాలకు పోస్ట్ మార్టం చేపట్టారు. ప్రమాదంలో మరణించిన వారిలో ముగ్గురు జార్ఖండ్‌కు చెందిన భోలేనాథ్ (45), ప్రవీణ్ (38), కమలేష్ (36 ), బీహార్ కు చెందిన సోను కుమార్ (36), ఆంధ్రప్రదేశ్ కు చెందిన శ్రీను (40)గా గుర్తించారు. ఈ ఘటన పాలమూరు, రంగారెడ్డి ప్యాకేజీ -1లో జరిగింది. మరోవైపు జూన్ 10వ తేదీన పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను నేషనల్ లేబర్ కమిషన్ చైర్మన్ పపరిశీలించారు. నిర్మాణ పనుల్లో రక్షణ చర్యలు పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రతా లోపాలపై ఇరిగేషన్ అధికారులను హెచ్చరించారు. అయినా.. కాంట్రాక్టు ఏజెన్సీ, అధికారులు పట్టించుకోకపోవడంతోనే ఇవాళ ఐదుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణ పనుల్లో క్రేన్ ప్రమాదం జరిగి ఐదుగురు కార్మికులు మృతిచెందడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ చనిపోవడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబ సభ్యులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదం జరగడానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రమాదం జరిగి ఐదుగురు కార్మికులు దుర్మరణం చెందడం దిగ్భ్రాంతి కలిగించిందని టీ పీసీసీ చీఫ్, మల్కాజ్ గిరి ఎంపీ రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రేవంత్ డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## గూడూరు ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

మొదటిపేజీ తరువాయి..

వెంటనే మహబూబాబాద్ ఏరియా హస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తున్నారు. వానపాము పడ్డ పప్పు, కిచిడి తినడం వల్లే ఫుడ్ పాయిజన్ అయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వా÷-డర్గ÷న్ పై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కలెక్టర్ రావాలంటూ ఆందోళన చేపట్టారు. గూడూరులోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై అధికారులు స్పందించారు. వా÷-డర్గ÷న్ స్వామిని సస్పెండ్ చేస్తూ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎర్రయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఫుడ్ పాయిజన్, విధుల్లో నిర్లక్ష్యంపై చర్యలు తీసుకున్నారు.

## బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ ఓవర్ యాక్షన్

ఉద్యోగులకు నోటీసులపై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్,జూలై29: బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌పై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 24న మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు జరిగిన విషయం తెలిసిందే. వేడుకలకు హాజరు కాలేదంటూ బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలోని ముగ్గురి సిబ్బందికి కమిషనర్ నోటీసులు జారీ చేశారు. ఈ విషయం మంత్రి కేటీఆర్ దృష్టి రాగా స్పందించారు. కమిషనర్ తీరుపై విచారం వ్యక్తం చేస్తూ.. సస్పెండ్ చేయాలని మంత్రి సీడీఎంను ఆదేశించారు. ఇలాంటి అభిమానాన్ని ప్రోత్సహించడంలో తాను చివరి వ్యక్తిననంటూ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.

# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి..

శుక్రవారం భద్రాద్రి రామయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయంలోని శ్రీలక్ష్మి తాయారు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేద పండతులతో చంద్రబాబు వేదాశీర్వచనం పొందారు. అనంతరం స్వామివారి జ్ఞాపిక, స్వామి వారి లడ్డు ప్రసాదాలను చంద్రబాబుకు ఆలయ ఈఓ అందజేశారు.
చంద్రబాబు నాయుడు గురువారం అర్ధరాత్రి భద్రాచలం చేరుకున్నారు. బూర్గంపాడు నుంచి అర్ధరాత్రి ఒంటి గంటకు భద్రాచలం చేరుకున్న చంద్రబాబుకు దారిపొడవునా జననీరాజనం పలికారు. జనం ఉత్సాహం చూసి చంద్రబాబు... ఓపికగా వారితో మాట్లాడారు. తెలుగు జాతి ఉన్నంత కాలం ఎన్టీఆర్



పేరు చరిత్రలో నిలిచి ఉంటోందన్నారు. ఐటీసీ, సింగరేణి కి తెలుగుదేశం పాలనలో ఎంతో ప్రోత్సాహం అందించానని గుర్తుచేశారు. హైటెక్ సిటీ, జీనోమ్ వ్యాలీతో హైదరాబాద్ కు బ్రాండ్ ఇమేజ్ తెలుగుదేశం పాలనలోనే వచ్చిందన్నారు. తెలుగుజాతి కోసం నిరంతరం పనిచేస్తానని చెప్పారు. భద్రాచలం వద్ద కరకట్ట నిర్మాణంతో తెలుగుదేశం పాలన దూరదృష్టి ఏంటో తెలిసిందని చంద్రబాబు చెప్పుకొచ్చారు. 2002లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కరకట్ట నిర్మాణం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన కరకట్ట భద్రాద్రి వాసుల పాలిట శ్రీరామరక్షగా నిలిచిందని ఈ సందర్భంగా చంద్రబాబుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు మాట్లాడుతూ... 20ఏళ్ల క్రితం కట్టిన కరకట్టను ప్రజలు ఈనాటికీ గుర్తుపెట్టుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఎన్టీఆర్ హయాంలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఈ సమస్యను స్వయంగా పరిశీలించానని చెప్పుకొచ్చారు. చేసిన అభివృద్ధి సామాజిక సేవా శాశ్వతంగా ఉండటం ఎంతో తృప్తి నిస్తోందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉన్న చిన్నపాటి లోటుపాట్లను ప్రభుత్వం శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. విలీన గ్రామాల్లో కరకట్టల నిర్మాణం చేపట్టి బాధిత ప్రజలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని చంద్రబాబు సూచించారు. చంద్రబాబును భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఐదు విలీన గ్రామాలు తిరిగి తెలంగాణలో కలిపేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా చంద్రబాబును పొదెం వీరయ్య విజ్ఞప్తి చేశారు. ఐదు విలీన గ్రామాలు తిరిగి తెలంగాణలో కలిపేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా చంద్రబాబును పొదెం వీరయ్య విజ్ఞప్తి చేశారు. మరోవైపు భద్రాచలంలో తెలంగాణ పార్టీ ముఖ్య నేతలతో చంద్రబాబు సమావేశమయ్యారు. తెలంగాణ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులతో విడిగా సమావేశమయ్యారు. వరద ముంపు ప్రాంతాల్లో సమస్యలపై ప్రధానంగా చర్చించనున్నారు. స్థానికంగా ఎదురయ్యే సమస్యలను నేతలు చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చారు. విలీన ఐదు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చంద్రబాబుకు వివరించారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు చొరవ చూపాలని నేతలకు టీడీపీ అధినేత సూచన చేశారు. సెప్టెంబర్‌లో ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు హాజరుకావాలని నేతలు కోరగా... తప్పక హాజరవుతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఖమ్మం సభ తర్వాత తెలంగాణాలో పార్టీ పూర్వ వైభవానికి కలిసికట్టుగా పనిచేయాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. విలీన మండలాల్లో రెండోరోజు పర్యటన కొనసాగింది. ఎటపాక, కూనవరం, విఆర్ పురం మండలాల్లోని తోటపల్లి, కోతులగుట్ట, కూనవరం, రేఖపల్లి ప్రాంతాల్లో బాబు పర్యటన సాగనుంది. ముంపు బాధితుల్ని పరామర్శించి వారి సమస్యలను చంద్రబాబు తెలుసుకున్నారు. టీడీపీ హయాంలో 20 ఏళ్ల క్రితం కట్టిన కరకట్ట వల్లే భద్రచాలం పట్టణం సురక్షితంగా ఉందని మాజీ సీఎం, టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. భారీగా వరద వచ్చినా.. భద్రాచలం ప్రజలందరూ ధైర్యంగా నిద్రపోయారని తెలిపారు. కరకట్ట పైకి వరకు వరద వచ్చిందని.. తాము భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని కరకట్టను నిర్మించడం జరిగిందన్నారు. తాను ఈ విషయం మరిచిపోయినా.. ఇక్కడున్న వారు గుర్తుకు తెచ్చుకుంటున్నారని వెల్లడించారు. శ్రీరాముడి ఆదేశాల మేరకు 20 సంవత్సరాల క్రితం కరకట్టడం జరిగిందన్నారు. భ్రదాచలం టౌన్ క్షేమంగా ఉందంటే.. చాలా సంతోషంగా ఉందన్నారు. కరకట్ట సమయంలో కొంతమంది ఊహించలేదని...దాని ఫలితం ఇప్పుడు చూస్తున్నారు. ఏ పని చేసినా శాశ్వతంగా గుర్తుండేలా చేయాలని, వరదలు వచ్చిన సమయలో ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని సూచించారు. ఇంకా చిన్న చిన్న గ్యాప్ లున్నట్లు, భవిష్యత్ లో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వెల్లడించారు.

## అవినీతిలో కూరుకుపోయిన
# టీఆర్ఎస్ ప్రభుత్వం

- విమర్శలు, ఎదురుదాడితో తప్పించుకునే యత్నం
- టీఆర్ఎస్ నేతల్లో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది
- తెలంగాణలో బీజేపీ బలోపేతం అవుతోంది
- కార్యాకర్తలతో కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా

హైదరాబాద్,జూలై29:టిఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని అందుకే విమర్శలతో ఎదురుదాడి చేయాలని చూస్తోందిన కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. దీంతో సహజంగానే ప్రస్తుత ప్రభుత్వం ఆందోళనలో ఉందన్నారు.కేంద్ర పథకాలను టీఆర్ఎస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. నగరంలో కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా పర్యటన కొనసాగుతోంది. పార్లమెంటరీ ప్రవాసీ యోజన కార్యక్రమంలో భాగంగా బీజేపీ నేతలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. చంపాపేటలోని శుభం ప్యాలెస్‌లో సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా హాజరయ్యారు. హైదరాబాద్ లో పార్టీని బలోపేతం చేసే బాధ్యతలను పార్టీ తనకు అప్పగించిందన్నారు. కోర్ కమిటీ సమావేశంలో.. హైదరాబాద్ లోక్‌సభ పరిధిలో బీజేపీ పార్టీ పరిస్థితి గురించి జ్యోతిరాదిత్య సింధియా అడిగి తెలుసుకున్నారు. పార్లమెంట్ ప్రవాస్ యోజనలో భాగంగా హైదరాబాద్ పార్లమెంట్ కు సింధియా బీజేపీ ఇన్ ఛార్జ్ గా వ్యవహరిస్తున్నారు. పాతబస్తీలో రెండ్రోజుల పాటు బీజేపీ నేతలు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ బలోపేతంపై ప్రధానంగా ఫోకస్ చేశారు. మలక్ పేట్, చంద్రాయణగుట్ట, గోషామహాల్, చార్మినార్, కార్వాన్ అసెంబ్లీ పరిధిలో జ్యోతిరాదిత్య సింధియా పర్యటన కొనసాగనుంది. రెండు రోజుల పాటు ఫలకనూమా ప్యాలెస్ లో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా బస చేయనున్నారు. పాతబస్తీకి మెట్రో రైలును ఎందుకు విస్తరించడం



ప్రతి బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమని సింధియా తెలిపారు. కేంద్ర నిధులపై కేటీఆర్ చెప్పేవన్నీ అబద్దాలే అని చెప్పారు.తెలంగాణ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం ఎనిమిదేండ్లుగా సాయం చేస్తోందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా తనదైన శైలిలో విమర్శల బాణాలు సంధించారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఉందన్నారు. తెలంగాణలో రోజు రోజుకు ప్రజల్లో బీజేపీ, మోదీ పట్ల ఆదరణ పెరుగుతోందన్నారు. జీహెచ్ ఎంసీ ఎన్నికలను చూస్తే గతంలో కార్పొరేటర్ల ఎన్నికల్లో కేవలం 4 శాతం మాత్రమే బీజేపీవి ఉండేవి. కానీ గత ఎన్నికల్లో 38 బీజేపీ గెలిచిందన్నారు. బీజేపీ, మోదీపై ప్రజలకు నమ్మకం పెరుగుతోందన్నారు. శాసనసభకు సంబంధించి గత ఎన్నికలు తెలుగుదేశంతో కలిసి పోరాడితే బీజేపీతో గెలిచిన సీట్ల కంటే ఇప్పుడు సొంతంగా బీజేపీ పోటీ చేసి గెలుస్తోందన్నారు. ఇప్పుడు ముగ్గురు నేతలు గెలిచారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన ఆయన... ముర్మును అవమానించడమంటే గిరిజనులు, మహిళలను కించపరచడమేనని స్పష్టం చేశారు. ఇకపోతే జిల్లా లేదని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రశ్నించారు. ఓల్డ్ సిటీ అభివృద్ధిని అడ్డుకుంటున్న శక్తులకు ప్రజలు తగిన బుద్ది చెప్తారని తెలిపారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం సాయంత్రం భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి సింధియా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సింధియా మీడియాతో మాట్లాడారు. పాతబస్తీ సంక్షేమం - అభివృద్ధి బీజేపీ విధానమన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే పాతబస్తీని అభివృద్ధి చేసి చూపిస్తామని హామీనిచ్చారు. భాగ్యలక్ష్మి దేవాలయం చారిత్రాత్మకమైందని, అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. భాగ్యలక్ష్మి దేవాలయానికి వెళ్లే సమయంలో రోడ్లపై సింధియా సెటైర్ వేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. హైదరాబాద్ లో ఉన్న రోడ్లను చూసి తీవ్ర అసంతృప్తికి గురైనట్లు తెలిపారు. కేవలం 10 నిమిషాల దూరానికి సుమారు 30 నిమిషాలు పట్టిందని తెలిపారు. రూ. పది వేల కోట్లతో వేయి కిలోమీటర్ల రోడ్లను నిర్మిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెప్పిందనే విషయాన్ని ఆయన ట్వీట్ లో వెల్లడించారు.

# నగరంలో పెరుగుతున్న డెంగీ జ్వరాలు

ఇప్పటికే 596 కేసులు నమోదు

భారీగా కేసులు నమోదవుతుండటంతో ప్రజల్లో ఆందోళన

హైదరాబాద్,జూలై29: హైదరాబాద్ నగరంలో కొద్దిరోజులుగా డెంగీ జ్వరాలు పెరుగుతున్నాయి. ఇంత జరుగుతున్నా.. జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు నిర్లక్ష్యం వీడట్లేదు. జిల్లా మలేరియా అధికారుల లెక్కలకు, జీహెచ్ఎంసీలోని ఎంటమాలజీ విభాగం గణాంకాలకు పొంతన ఉండట్లేదు. ఫలితంగా.. ఒక ఇంట్లో.. ఒకరితో మొదలైన డెంగీ జ్వరం.. ఇంట్లోని అందరినీ తాకుతోంది.

గతేడాది జులై నెలాఖరు వరకు 130 డెంగీ కేసులు నమోదవగా, ఈ ఏడాది ఇప్పటికే 596 కేసులు నమోదయ్యాయి. గతేడాదిలో మొత్తం 1559 కేసులు నమోదవగా, ఈ ఏడాది ఆ సంఖ్య మూడు రెట్లకుపైగా ఉండొచ్చని వైద్యులు అంచనా వేస్తున్నారు. నగరంలో ఫాగింగ్ కోసం 18 యూనిట్లు పని చేస్తున్నాయి. ఒక్కో యూనిట్‌లో 19 మంది ఉంటారు. అందులో ఒకరు సూపర్‌వైజరు. దోమల మందును పిచికారి చేసే బృందాలు 107 ఉన్నాయి. ఒక్కో బృందంలో 19 మంది ఉంటారు. మొత్తంగా దోమల నివారణ విభాగంలో 2,500ల మంది సిబ్బంది ఉంటే.. అందులో సగం మంది కూడా రోజువారీ కార్యక్రమాల్లో పాల్గొనట్లేదు. ఫాగింగ్ కోసం ఇచ్చే డీజిల్, పెట్రోలును కొందరు సిబ్బంది అమ్ముతుండగా, ఇంటింటికి తిరిగి మందు చల్లాల్సిన సిబ్బందేమో.. ఇంటి గోడపై సంతకాలు చేసి చేతులు దులిపేసుకుంటున్నారు. పైగా.. ఉన్న అరకొర సిబ్బందిని కేంద్ర కార్యాలయం ఇతర అవసరాలకు మళ్లించింది.
రెండు పడక గదుల ఇళ్ల దరఖాస్తుల పరిశీలనకు దోమల విభాగం కార్మికులను ఉపయోగించుకుంటోంది. మరోవైపు హైదరాబాద్ నగర ప్రజలు అందం, ఆహ్లాదం కోసం పెంచుతున్న పూల మొక్కలు.. వాటి కోసం ఏర్పాటు చేసిన పూల కుండీలు ప్రస్తుతం డెంగీ దోమలకు నిలయంగా మారుతున్నాయి. కాగా, దోమలు ఎక్కువగా నిల్వ ఉండే ప్రదేశాలలో ఇంటి ఆవరణలోని పూల కుండీలు, మనీప్లాంట్స్, ఇతర చెట్ల పొదలు టైర్లు, ఖాళీ సీసాలు, కొబ్బరి బోండాలు ఇంటిపై మూతల్లేని నీటి ట్యాంకులు కొత్త నిర్మాణాలు, సెల్లార్లు తాళం వేసిన నివాసాలు విద్యా సంస్థలు, ఫంక్షన్ హాళ్లు ముంపు ప్రాంతాల్లో నిల్వ నీరు ఉన్న చోట ఉంటాయి. అందుకే అలాంటి వాటిని పరిశుభ్రంగా ఉంచుకుంటే డెంగీ రాకుండా అరికట్టవచ్చు. గతేడాది సంపన్నులు ఎక్కువగా నివసించే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి ప్రాంతాల్లో నమోదయ్యాయి పేద, మధ్య తరగతి ప్రజలతో పోలిస్తే సంపన్నుల నివాసాలు విశాలంగా ఉంటాయి. వీరు ఇంటి ఆవరణలో అందం, ఆహ్లాదకర వాతావరణం కోసం మనీ ప్లాంట్లు, రకరకాల పూల మొక్కలు పెంచుకుంటారు. వీటి కోసం భారీ కుండీలను ఏర్పాటు చేస్తుంటారు. వర్షపు నీరు వీటిలో చేరి రోజుల తరబడి నిల్వ ఉంటుంది. వీటిలో డెంగీ దోమలు గుడ్లు పెట్టి వాటి వృద్ధికి కారణమవుతున్నట్లు వైద్య నిపుణులు అభిప్రాయపడ్డారు. కొత్త కాలనీలు, నిర్మాణాలు, సెల్లార్లు ఎక్కువగా ఉన్న శివారు ప్రాంత మున్సిపాలిటీల్లోనూ డెంగీ కేసులు భారీగా నమోదవుతుండటం ఆందోళన కలిగించింది. ఆ సమయంలో అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి డెంగీ కేసులను అరికట్టారు.

## వరద తీవ్రతతో 100 ఎకరాల భూములలో ఇసుక మేటలు

**ధర్మపురి జూలై 29 (ప్రజామంటలు):** నియోజకవర్గం లోని వరద ప్రభావిత ప్రాంతం



జైన లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా వరద తీవ్రతతో నష్టపోయిన రైతులు పంటలను, దాదాపు 100 ఎకరాల భూములలో ఇసుక మేటలు వేశాయనీ, వందలాది కరెంట్ మోటార్స్ గోదావరి వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయని, రైతుల పరిస్థితి ఉన్నత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## విఆర్ఓ ల దీక్ష కు మహిళ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలి సంఘీభావం

**జగిత్యాల జూలై 29 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రోజులుగా వి ఆర్ ఎ లు నిరవధిక సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే అందులో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో వి ఆర్ఎ ల నిరవధిక సమ్మెకు మద్దతుగా జగిత్యాల జిల్లా




కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు తాటి పర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మహిళ కార్యకర్తలతో వెళ్లి సమ్మె చేస్తున్న వి ఆర్ఎ లకు జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ పక్షాన వారికి తమ సంఘీభావం తెలిపారు...జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.... గత ఎనిమిది ఏండ్లుగా తెరాస ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష వైఖరిని ఎండగడుతూ, అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ విఆర్ఓ లకు ప్రకటించిన పే స్కెల్ కు సంభందించిన జి.ఓ. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విఆర్ఓ ల న్యాయ బద్ధమైన సమ్మెకు పట్టభద్రుల ఎ మ్మెల్సీ జీవన్ రెడ్డి సూచనలతో మున్ముందు మీకు తోడుగా ముందుకు వెళ్తామని మీ సమస్యలకు పరిష్కారం వచ్చేంతవరకు మీకు మహిళా కాంగ్రెస్ పక్షాన అండగా ఉంటామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లు గాజుల లలిత, ఆకారపు రూప, చిట్ల లత, బింగి సుమ, మరియు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు.

## గంగమ్మ ఆలయం వద్ద అన్నదానం

**జగిత్యాల జూలై 29 (ప్రజామంటలు):** గంగమ్మ బోనాల జాతర కార్యక్రమంలో భాగంగా తిప్పన్నపేట ముప్పారపు చెరువు గంగమ్మ ఆలయం వద్ద అన్నదాన



కార్యక్రమం లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ ఫోరం జిల్లా అధ్యక్షులు పంబాల రామ్ కుమార్, కౌన్సిలర్ లు పద్మ సింగరావు, అల్లే గంగాసాగర్, కూసరి అనిల్, పిట్ట ధర్మరాజు, క్యాదాసు నవీన్, మాజీ సర్పంచ్ రౌతు గంగాధర్, కూతురు శేఖర్, గంగ పుత్ర సంఘం అధ్యక్షులు కొంౘ్ర శంకర్, ఉపాధ్యక్షులు సిరికొండ రాజేందర్, ప్రధాన కార్యదర్శి కోంౘ్ర రాజేంద్ర ప్రసాద్, గంగ పుత్ర సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి మహిళా రైతు మృతి

**హుస్నాబాద్ జులై 29 (ప్రజామంటలు):** ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మహిళా రైతు మృతి చెందిన సంఘటన గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఉమ్మడి మండలంలోని కుందనవాని పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఏలేటి రమ (50) వ్యవసాయ బావి వద్ద తమ పొలంలో కూలీలతో పాటు నాటు వేస్తున్నది. బహిర్భూమి కోసం బావి గడ్డ పక్కకు వెళ్లేందుకు బావి పక్కనుండి ఒడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఆమె కాలుజారి బావిలో పడింది. ఈత రాక పోవడంతో రమ నీటిలో మునిగిపోయింది. ఆరు బయటకు వెళ్లిన రమ ఎంతసేపటికి కూలీల వద్దకు రాలేదు. దాంతో ఆమె కోసం కూలీలు వెతకారు. అటు ఇంటికి ఇటు కూలీల వద్దకు రాకపోవడంతో పక్కనే ఉన్న బావిలో వెతకగా రమ శవమై కనిపించింది. కూలీలు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. విషయం తెలుసుకున్న అక్కన్నపేట ఎస్.ఐ. వివేక్ సంఘటన స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో రమ మృతదేహాన్ని బయటకు తీశారు.



## న్యాయవాదిపై దాడిని ఖండిస్తున్నాం

### పిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి జులై (ప్రజామంటలు): మెట్ పల్లి పట్టణానికి చెందిన న్యాయవాది కాంగ్రెస్ పార్టీకి చెందిన కొమిరెడ్డి లింగారెడ్డి పై మొన్న రాత్రి జరిగిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ మేరకు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ సమస్య అయినా ప్రజాస్వామ్యయుతంగా పరిష్కరించుకోవాలని దాడులు సమం జసం కాదని అన్నారు. ముందు ముందు ఇలాంటి దాడులు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జువ్వాడి కృష్ణా రావు డిమాండ్ చేశారు.

# ఎక్కడున్నా ధర్మమే ప్రాధాన్యము!!

### శభాష్!! శ్రీచరణ్ శర్మ.

**వరంగల్ 29 జూలై (ప్రజా మంటలు) :** అర్ధ శతాబ్దపు పురాణమైన వీరన్న ఆలయ భూములకు కబ్జాదారుల దుశ్చర్యలకు బ్రేక్ వేసిన గుండి శ్రీచరణ్ శర్మ!!వీరన్న దేవాలయం, వరంగల్ జిల్లాలోని ఆరపల్లి గ్రామంలో ఉంది. స్థానికులు అందరూ కలిసి, ఓ దేవాలయ కమిటీ లాగా ఏర్పడి దేవాలయము దాని భూములని క్రమబద్ధీకరణ చేస్తూ, స్వామి వారి మూల విరాట్ కి, ధూప దీప నైవేద్యములు అందించుటకు నడుంబిగించారు. ఇంతలోనే భూ కబ్జాదారులు - బడాబాబుల కన్ను ఆలయ భూమిపై పడి కబ్జాకు పాల్పడ్డారు. కొత్తగా ఏర్పడ్డ ఆలయ కమిటీ శక్తివంచన లేకుండా, వారిని అడ్డుకునే ప్రయత్నం జరిగింది. సాధారణంగానే, నాయకుల అండదండలతో, తిమ్మిని బమ్మిని చేసే ప్రయత్నం కూడా ప్రారంభించారు కబ్జా దారులు.ఇట్టి పరిస్థితుల్లో ఆలయ కమిటీ, అనూహ్యంగా ఏర్పడ్డ ప్రతికూల పరిస్థితులను వివరిస్తూ గుండి శ్రీచరణ్ శర్మ ను సంప్రదించింది.మొత్తం వ్యవహారాన్ని లోతుగా అధ్యయనం చేసిన శ్రీచరణ్ శర్మ , ఈ విషయాన్ని ఎండోమెంట్స్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు పోవడం జరిగింది.జరిగిన వృత్తాంతమంతా కూలంకుషంగా ఉన్నతాధికారులతో వివరించిన అనంతరం, శ్రీచరణ్ శర్మ , ఈరోజు వరంగల్ జిల్లా ఆరేపల్లి నుంచి వీరన్న దేవాలయం కమిటీని, తెలంగాణ ఎండోమెంట్స్ ఉన్నతాధికారులతో హైదరాబాదులో సమావేశం పరిచారు. మొత్తం విషయం అర్థం చేసుకున్న ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకుంటామని, దేవాదాయ మంత్రి వర్యులు దృష్టికి తీసుకుపోయి వివరిస్తామని, కఠిన చర్యలు తీసుకుంటామని స్పందించారు. అంతేకాకుండా పురాతనమైన దేవాలయానికి, నూతన ధ్వజస్తంభం ఏర్పాటు కూడా సహకరించే ఆలోచన



శభాష్!! శ్రీచరణ్ శర్మ.

చేస్తామని ఎండోమెంట్స్ ఉన్నతాధికారులు గ్రామం నుంచి వచ్చిన ఆలయ కమిటీ వారు కోరగా సానుకూలంగా స్పందించారు. చెయ్యి జారి పోతుంది అనుకున్న దశలో, ఉన్నతాధికారులకు చెప్పి, న్యాయం జరిగేలాగా చూసిన గుండి శ్రీచరణ్ శర్మ కు దేవాలయ కమిటీ సభ్యులు బొమ్మగాని రమేష్, వేణు, చెరలు, యాది నరసయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.

### వర్గీకరణను విస్మరిస్తే మాదిగల చేతిలో

# బీజేపీకి తగిన గుణపాఠం తప్పదు

**జనగామ జూలై 29 (ప్రజామంటలు):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను విస్మరిస్తే బిజెపికి మాదిగల చేతిలో తగిన గుణపాఠం తప్పదని, మాట మీద కట్టుబడే నైజం బీజేపీకి ఉంటే ఇచ్చిన మాటకు కట్టుబడి నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని ఎం.ఎస్. పి ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు పెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారం 9వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో బెడ బుడిగ జంగాలు కూర్చున్నారు. ఈదీక్షలకి ఎం.ఎస్.పి. జిల్లా ఇంచార్జి ఇనుముల నరసయ్య మాదిగ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ.... ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటానికి 27 ఏండ్లుగా బీజేపీ మద్దతు పలుకుతుందని, పరిష్కారం చూపాల్సిన సమయం వచ్చిన మౌనంగా వహిస్తూ మాదిగలకు తీరని ద్రోహం చేస్తుందని అన్నారు. బీజేపీ చేసిన వాగ్దానాలు, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల వలన మాదిగలు ఎంతో నమ్మకంతో ఎదురు చుస్తే బీజేపీ మోసం చేస్తోందని అన్నారు. బీజేపీకి చిత్తశు ద్ధి ఉంటే పార్లమెంట్ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి. టౌన్ ఇంచార్జి గువ్వల రవి మాదిగ, బేడా బుడగ జంగాల నాయకులు చింతల యాదగిరి, మోటే కొండయ్య, మోతే ఐలయ్య, చింతల




పొట్టి గిరి, పర్వతం యాదగిరి, మోతే స్వామి, వానారాసి ఐలయ్య, తూర్పాటి బాలయ్య, చింతల పరశురాములు, విహెచ్ పి.ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్రు నగేష్, నేతలు కంతి రాము, గంపల కమలాకర్, కడమంచి కుమారస్వామి పాల్గొన్నారు.

# వీఆర్ఎల దీక్షలకు మద్దతు ప్రకటించిన కాంగ్రెస్

**జనగామ జూలై 29 (ప్రజామంటలు):** టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జనగామ తహసీల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఎలు చేస్తున్న రిలే నిరాహారదీక్షకు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపింది. అనంతరం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా, జనగామ పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్,ఒబిసి సెల్ జనగామ జిల్లా అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్, జనగామ మండల అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.... వీఆర్ఏల డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీఆర్ఏల పోరాటానికి తమ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. అన్నీ సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పిన కేసీఆర్ ఎనిమిదేళ్ల పాలనలో ప్రజా సమస్యలను విస్మరించారని విమర్శించారు. వీఆర్ఏల డిమాండ్లు న్యాయబద్ధమైనవని, తెలంగాణ వస్తే కాంట్రాక్టు వ్యవస్థ ఉండదని, ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారని. వెంటనే రెగ్యులేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బడికె కృష్ణస్వామి, పట్టూరి శ్రీనివాస్, సెల్ రాష్ట్ర కార్యదర్శి కర్రె రాజశేఖర్, జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాజిద్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, వడ్లకొండ రవీందర్ గౌడ్, జనగామ మండల నాయకులు బిర్రు నరసింహులు, వడ్లకొండ గ్రామ



అధ్యక్షుడు దండబోయిన ధర్మేందర్, మరిగడి గ్రామ అధ్యక్షుడు వట్నాల రామకృష్ణ, పసరమడ్ల గ్రామ అధ్యక్షుడు దేవులపల్లి నారాయణ, మరిగడి వడ్లకొండ గ్రామ ఉప సర్పంచ్ గదే అనిల్, ఉప సర్పంచ్ కురాకుల నాగరాజు, గుజ్జుల మధు, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర.ఫయాజ్ పొన్నాల యువసేన జనగామ పట్టణ అధ్యక్షుడు కందుల రాజు, వడ్లకొండ మాజీ గ్రామ అధ్యక్షుడు చెన్నోజు నగేష్ కుమార్, గుండె ఐలయ్య, తాండ్ర విజయ్, బత్తిని నిఖిల్, సౌద మహేష్, కుర్రెమ రవి కుమార్, బెజడి హరీష్ పాల్గొన్నారు.

### సోనియా గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన

# స్మృతి ఇరానీ దిష్టిబొమ్మ దగ్ధం

**జనగామ జూలై 29 (ప్రజామంటలు):** టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, టీపీసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు ఆదేశాల మేరకు జనగామ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలో సోనియా గాంధీ మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా స్మృతి ఇరానీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగలా కల్యాణి, మున్సిపల్ కౌన్సిలర్ లు జక్కుల అనిత, బాల్దే కమలమ్మ, జనగామ మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కామని జయ, బచ్చన్నపేట మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు వేణు వందన, సిద్ధేంకి గ్రామ సర్పంచ్ సుంకరి నిర్మల, స్టేషన్ ఘణపురం మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, జఫర్ గడ్ మండల మహిళ అధ్యక్షురాలు పోనగంటి శ్రీవాణి మాట్లాడుతూ.... పార్లమెంటు లోపల కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీని కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ఉద్దేశపూర్వకంగా విమర్శించారని ఆరోపించారు. ఎంపీ అదిరంజన్ చౌదరి రాష్ట్రపతి ని రాష్ట్రపత్ని అని పొరపాటున మాట్లాడడం జరిగిందని, దానికి ఎంపి క్షమాపణ కూడా చెప్పారని, కానీ బిజెపి కేంద్రమంత్రి శృతీ ఇరానీ సోనియాగాంధీ క్షమాపణ చెప్పాలని ఇష్టం వచ్చినట్లు పార్లమెంటులో మాట్లాడడం జరిగిందని అన్నారు. స్మృతి ఇరాని కూతురు కేసును పక్కతోవ పట్టించాలనే ఉద్దేశంతో సోనియా గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ స్మృతి ఇరానీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. సోనియా గాంధీ నాయకత్వానికి వ్యతిరేకంగా అసభ్యకరంగా అన్ పార్లమెంటరీ భాషను ఉపయోగించి మాట్లాడడాన్ని బిజెపి ప్రభుత్వం ఈడి అనే సాకుతో ఈ విధంగా ఇబ్బంది పెడుతున్నారని, దేశ ప్రజలు చూస్తున్నారని, బిజెపి ప్రభుత్వానికి వారే బుద్ధి చెబుతారు వెంటనే స్మృతి ఇరాని సోనియా గాంధీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, జనగామ మండల అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి, ఉమ్మడి



వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యూఐ మాజీ అధ్యక్షుడు జక్కుల వేణుమాధవ్, జిల్లా నాయకులు కట్ట కృష్ణ, బడికె కృష్ణస్వామి, పట్టూరి శ్రీనివాస్, కామని శ్రీనివాస్ జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాజిద్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, మహిళ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు గాడిపెల్లి సక్కుబాయి, వెంకిర్యాల గ్రామ అధ్యక్షుడు ప్రసాద్, వడ్లకొండ రవీందర్ గౌడ్, జనగామ మండల నాయకులు బిర్రు నరసింహులు, గోపిరాజుపల్లి గ్రామ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి , మరిగడి గ్రామ అధ్యక్షుడు వట్నాల రామకృష్ణ, పసరమడ్ల గ్రామ అధ్యక్షుడు దేవులపల్లి నారాయణ, వడ్లకొండ గ్రామ ఉప సర్పంచ్ గదే అనిల్, కాంటెస్ట్ అభ్యర్థి గుజ్జుల మధు, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ఫయాజ్, పొన్నాల యువసేన జనగామ పట్టణ అధ్యక్షుడు కందుల రాజు, యశ్వంతపూర్ గ్రామ యూత్ అధ్యక్షుడు బాల్నే నరేష్, తాండ్ర విజయ్, బత్తిని నిఖిల్, సౌద మహేష్, అజం బెజడి హరీష్ పాల్గొన్నారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీ

**ఎల్కతుర్తి జూలై 29 (ప్రజామంటలు):** ఈరోజు ఎల్కతుర్తి గ్రామ



సర్పంచ్ ఆధ్వర్యంలో ఇంటికి ఆరు మొక్కలు మూడు పండ్ల మొక్కలు మూడు పూల మొక్కలు ప్రతి ఇంట్లో నాటాలని హరిత హారం కింద సర్పంచ్ నిరంజన్ రెడ్డి గడపగడపకు వెళ్లి స్వయంగా మొక్కలు అందజేసారు. మొక్కలు నాటడం ముఖ్యం కాదని నాటిన మొక్కలను జీవిత కాలం ఉండేలా చూడాలని అన్నారు. ఇందులో సర్పంచి కొమ్మిడి నిరంజన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, కారోబార్ గుడి లక్ష్మణ్, వార్డు సభ్యులు సపాయి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టుని బ్రిడ్జిగా మార్చాలని ఎమ్మెల్యే కు వినతి

**జగిత్యాల జూలై 29 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ గోవిందపల్లి వెంకటాద్రి నగర్ లో వాగుపై ఉన్న కల్వర్టుని బ్రిడ్జిగా మార్చాలని



మరియు వెంకటాద్రి నగర్ లో మౌలిక సౌకర్యాలు రోడ్లు డ్రైనేజీలు తాగునీటి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఎన్‌యూ కలిసి వినతి పత్రాన్ని అందించిన వెంకటాద్రి నగర్ నివాసులు, దీనిపై ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, వెంకటాద్రి సంక్షేమ సంఘం అధ్యక్షులు నాంపల్లి హనుమాండ్లు, ప్రధాన కార్యదర్శి రాపర్తి లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షులు రాపర్తి రాజేశం, మరియు కార్యవర్గ సభ్యులు.

## అంబారి పేట చెరువు మరమ్మత్తుకై ఎమ్మెల్యే కు వినతి

**జగిత్యాల జూలై 29 (ప్రజామంటలు):** అంబారిపేట కుమ్మరి కుంట చెరువు మరమ్మతులు చేపట్టాలని మత్స్య పారిశ్రామిక సహకార సంగం సభ్యులు ఈరోజు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎమ్మెల్యే సంజయ్



కుమార్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కుమ్మరి కుంటలో చేపలు పెంచుకొని జీవిస్తున్నామని, గతంలో వర్షాల కారణంగా కట్ట కూడా తెగిపోయిందని ప్రభుత్వం ద్వారా మరమ్మతులు చేశారన్నారు. చెరువు ఎఫ్ టీ ఎల్ భూములలో కొందరు మట్టి పోసి ఆక్రమిస్తున్నారని అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని, చెరువులో చేప పిల్లలను మత్స్యశాఖ డిపార్ట్మెంట్ ద్వారా పంపిణీ చేయాలని మా హక్కులు కాపాడి న్యాయం చేయాలని కోరగా ఫిషరీస్ అధికారులతో మాట్లాడి, న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎఫ్సి ఎస్ అధ్యక్షులు గుమ్ముల అంజయ్య, డైరెక్టర్ ఆరుముళ్ళ పవన్, నాచుపల్లి రెడ్డి, రమేష్, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ లో రైతుల జీవన విధానం మారింది

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల జులై 29 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రం లో రైతుల జీవన విధానం మారింది అని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల అర్బన్ మండల హస్నా బాద్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ అధ్వర్యంలో హస్నాబాద్ గ్రామ బీజేపీ పార్టీ



సీనియర్ నాయకులు శ్రీనివాస్ మరియు వారి అనుచరులు శుక్రవారం టీఆరెఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా టీఆరెఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేష్, మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ రావు, సర్పంచ్ లక్ష్మణ్ రావు, ఎంపీటీసీ మల్లా రెడ్డి,రైతు బందు మండల కన్వీనర్ శంకర్, ఎస్టీ విభాగం అధ్యక్షులు శ్రీరామ్ బిక్ష పతి, పార్టీ ఉపాధ్యక్షులు గంగాధర్, అర్బన్ మండల పార్టీ సంయుక్త కార్యదర్శి నరేందర్ రావు, నాయకులు వెంకట్ రావు, నాగరాజు, అంజి రవి, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి, ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు జైన గ్రామప్రజలు

**ధర్మపురి జూలై 29 (ప్రజామంటలు):** రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాలతో, జైన గ్రామానికి గ్రామంలో వర్షానికి గత వారం కూలి పోయిన ఇండ్లకు తక్షణ సహాయం కిందరూ 5200 ఇచ్చి, ప్రభుత్వ పరంగా నష్ట పోయిన వారిని అందరిని ఆదుకుంటాం అని మరియు పంట పొలాలలోకరెంట్ పొల్లు వేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేస్తున్న ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల కి అండగా నిలుస్తున్న సందర్భంగా మ జైన గ్రామపంచాయతీ పక్షాన నాయకుల అందరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో పాల్గొన్న డీసీఎంస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి అన్న గారు ఎంపీపీ చిట్టి బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్, వైస్ చైర్మన్ సునీల్, సొసైటీ చైర్మన్ నరేష్, ఎమ్మార్వో వెంకటేష్, ఇంచార్జి సర్పంచ్ మహేష్ పల్లె సర్పంచ్ లక్ష్మన్ రెడ్డి అన్న లిఫ్ట్ చైర్మన్ ప్రేమ్ చందర్ రావ్ పార్టీ అధ్యక్షులు రమేష్ పాల్గొన్నారు.

# దేశ ప్రగతిపై చిత్తశుద్ధి లేని నేతలు

దేశంలో ఏటా స్వాతంత్ర్య ఉత్సవాలు చేసుకోవడం తప్ప దేశ ప్రగతి,ప్రజల సమస్యలపై పాలకులు చర్చించడం లేదు. పార్లమెంట్ ప్రజల సమస్యలపై చర్చించదా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. పార్లమెంట్ వ్యవహారాలు వాయిదాలు, సస్పెన్షన్లకే పరిమితం అయ్యింది. ఇపక్షాల తీరును దూషిస్తున్న ప్రభుత్వం తాను కూడా అదే కోవలో పయనిస్తోంది. తాము చేస్తున్ననిర్ణయాలు ప్రజలకు ఏ మేరకు ప్రయోజనం కలిగిస్తున్నాయో ఆలోచించడం లేదు. ఇకపోతే దేశంలో ఉన్న ప్రజలకు మౌళిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం అవుతోంది.ప్రధానంగగా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో.. ఆజాదీకా అమృత్ మహోత్సవాలు చేసుకుంటున్న సందర్భంలో ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామా లేదా అని కూడా చర్చించడం లేదు. క్షేత్రస్థాయి సమాచార సేకరణ జరగడం లేదు. మన పాలకులు విద్యా వైద్య రంగాల్లో పూర్తిగా విఫలం అయ్యారు. ధరలను కట్టడి చేయడం లేదు. రూపాయి పతనాన్ని అడ్డు కోవడం లేదు. బ్యాంకుల మోసాలు పట్టించుకోవడం లేదు. ఎగగవేతదారులకు దారులు చూపుతున్నారు. వైద్య పరంగా మనమెంతగా వెనకబడి ఉన్నామో కరోనా కష్టాలతో తెలిసి వచ్చింది. ఇప్పటికీ సరైన వైద్య సదుపాయాలపై దృష్టి సారించడం లేదు. ఆక్సిజన్ దొరక్క వేలాదిమంది చనిపోతే ఒక్కరు కూడా చనిపోలేదని గతేడాది పార్లమెంటు వేదికగా ప్రభుత్వం చేసిన ప్రకటన చూసి సిగ్గుపడాలి. వేలాదిమంది ఆక్సిజన్ కొరతతో చస్తే ఇలాంటి ప్రకటనలు చేసి తమ గురివింద సామెతను గుర్తు చేసుకున్నారు. అంతా బాగుందనే ఫీలింగ్ ఇచ్చే క్రమంలో ప్రజలను అవమానపరిచారు. అయినా కరోనా అనుభవాలతో పాలకులు కళ్లు తెరవడం లేదు. నేటికీ సాగు,తాగునీరు, విద్యుత్ సరఫరాలపై ఆలోచనలు లేవు. వరదలతో అనేక రాష్ట్రాల ప్రజలు అల్లాడితే వారిని ఆదుకునే ప్రయత్నాలు చేయలేదు. అంతా అయిపోయాక కేంద్ర బృందాలు వచ్చి సర్వేల పేరుతో కాలయాపన చేయడం మినహా ఏమీ చేయడం లేదు. ఇలాంటి విధానాలు మారాలి. దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే పథకాలు అమలు చేయడం ద్వారా దేశాన్ని పటిష్టంగా, అభివృద్ధి చేయాలన్న ఆలోచన చేయడం లేదు. పన్నుల రూపంలో లక్షల కోట్లు వసూలు చేస్తూ అనుత్పాదక రంగాలకు ఖర్చు చేస్తున్న తీరును ప్రజలు ఎండగట్టే రోజులు రాకపోవు. ప్రజాధనాన్ని ఇబ్బడిముబ్బడిగా ఖర్చులు చేయడం అలవాటుగా మారింది. పాలకులు తమ ఇళ్లలోంచి, తాము సంపాదించిన డబ్బుగా భావించి అప్పనంగా ఖర్చు చేస్తున్నారు. ఓట్లు రాబట్టే పథకాలను అమలు చేయడం అలవాటుగా చేసుకున్నారు. ఉచిత పథకాలను పక్కన పెట్టాలన్న డిమాండ్‌ను పట్టించుకో వడం లేదు. ఉచిత పథకాల కోసం కొత్తకొత్ ఆలోచనలు చేస్తున్నారు. ఇకపోతే విద్యుత్ రంగం తీసుకుంటే నేటికీ వేలాది గ్రామాలకు వెలుగులు ప్రసరించడం లేదు. దేశవ్యాప్తంగా రెండు లక్షల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు గతంలో ప్రకటించారు. సౌరశక్తితో ఎన్నో అద్భుతాలు చేయొచ్చు. ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారికి ముందుకు వచ్చే వారికి ఇది అవకాశంగా ఉంటుంది. యువతలో నైపుణ్యానికి కొదవ లేదు. ఇలా చేయడం ద్వారా ఎక్కడికక్కడ స్థానికులకు వందశాతం ఉద్యోగా లు ఇచ్చే విధంగా కృషి చేసే అవకాశం కూడా వస్తుంది. పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు ఇవ్వడం ద్వారా పారిశ్రామిక ప్రగతితో పాటు ఉపాధి రంగాలకు అవకాశం ఏర్పడుతుంది. నీరు, విద్యుత్ కనీస ప్రాథమిక హక్కుగా మారినా ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. ఇదే సమయంలో సోలార్ విద్యుత్‌పై జాతీయ విధానాలకు ప్రయత్నాలు చేయాలి.



తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయవిధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయాలి. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్థతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అందితేనే భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంటుంది. అయితే నేటికీ గ్రామాలకు సరైన నడకదారి లేదు. మొన్నటి వరదలను చూస్తే అనేక గ్రామాల్లో కనీసం వాగులపై చెక్ డ్యామ్‌ల నిర్మాణం కూడా సరిగా జరగలేదని తేలిపోయింది.

నదుల అనుసంధానం గురించి పదవి చేపట్టిన తొలినాళ్లలో మాట్లాడిన ప్రధాని మోడీ ఇంకా ఆ ప్రయత్నం చేయలేదు. జిఎస్టీతో ప్రజలు లబోదిబో మంటున్నా పట్టించుకోరు. ప్రజలు ఉద్యమాలు చేసి సాధించిన విశాఖ స్టీల్‌ప్లాంట్ లాంటి వాటిని అనుయాయులకు అప్పనంగా కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తుంటారు. పాలకులు చేయాల్సిన పనులు ఇవేనా అని ఒక్కోసారి ఆందోళన కలుగుతోంది. ఇలాంటి వారిని ఎందుకు ఎన్నుకున్నామా అనడానికి లేదు. ఎందుకంటే వారికన్నా ప్రజలు కూడా ఏమీ తీసిపోలేదు. డబ్బులు తీసుకుని ఓటేసిన పాపానికి ప్రజలు అనుభవించాల్సిందే. నిజానికి మనదేశంలో అనేక సహహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అనుబంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. ఇలా చేస్తే సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. అప్పుడు పెట్రో ఉత్పత్తు లపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తులకు మంచి ఆదరణ ఉంది. ఒక్క తెలంగాణలోనే ప్రస్తుతం రెండువేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. నిజానికి రోడ్లు, మంచినీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకుమించిన అభివృద్ధి మరోటి ఉండదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# తెలివిగల శిష్యుడు

ఒక గురువు గారు తనవద్దనున్న శిష్యులకు అప్పుడప్పుడు తెలివిని పెంచే పరీక్షలు పెట్టి వారికి ప్రశ్నించే తత్వం నేర్పి వారిని ప్రోత్సహిస్తూ తగిన బహుమతిని ఇచ్చేవాడు.

ఒకసారి గురువుగారు తన శిష్యులతో పొరుగు గ్రామానికి వెళుతున్నాడు. దారిలో ఒక స్త్రీ ఒక కూజా నిండా నీళ్లు తీసుకొని పోతున్నది నీ అనుకోకుండా ఆ కూజాకు రంధ్రం పడి నీళ్లు కారసాగాయి. వెంటనే గురువు గారు తన శిష్యులకు ఆ స్త్రీని చూపించి ఆమె అవస్థను చెప్పి " ఒరేయ్! ఇప్పుడు మీరు ఆ నడిచే స్త్రీ చేతిలో ఉన్న కూజాను ఆమె నుండి తీసుకొని అందులోని నీరు కారకుండా చేసి ఆమె ఇంటికి ఆ మిగిలిన నీటిని చేర్చాలి. ఆమెకు మీరు వెంటనే సాయపడాలి " అని అన్నాడు. అయితే ఒక షరతు. ఆ కూజాకు ఉన్న రంధ్రాన్ని మాత్రం ఒక పట్టీతో కానీ, గుడ్డతో కానీ మీరు మూయకూడదు" అని అన్నాడు. అప్పుడు గోవిందుడు అనే శిష్యుడు గురువు గారితో" గురువర్యా! అందు కొరకై మరొక కుండ గాని ,బిందె గాని ,కూజా కానీ, వేరే ఏ ఇతర పాత్రను గానీ ఉపయోగించవచ్చునా? " అని ప్రశ్నించాడు.గురువు గారు "అలా వీల్లేదు " అని అన్నాడు.

వెంటనే గోవిందుడు అక్కడికి వెళ్లి ఆమె చేతిలోని కూజాను తీసుకొని రంధ్రం ఉన్న వైపు ఆకాశంపైకి ఎత్తి కూజాను వ్యతిరేకంగా పట్టుకుని , ఆ కూజా మూతిని తన చేతితో గట్టిగా మూసి ఆమె ఇంటికి తీసుకొని వెళ్లి ఆమెకు ఆ మిగిలిన నీళ్లతో ఉన్న కూజాను అప్పగించాడు. ఆ కూజా రంధ్రం నుండి నీరు కార లేదు.అంతేకాదు.ఆమెను అడిగి ఇతర పనులకు కూడా సాయం చేసి వచ్చాడు.ఈ విషయం ఇతర శిష్యుల ద్వారా విన్న గురువుగారు గోవిందుని తెలివికి,సాయపడే గుణానికి ఎంతో ఆనందించారు.

మరొక్కసారి గురువుగారు తన ఆశ్రమంలో ఒక చెట్టు కింద బోధించే సమయంలో ఒక కోతుల గుంపు వెనుక నుండి వచ్చి ఆ చెట్టు పైకి చేరి అల్లరి చేస్తూ పోట్లాడుకో సాగాయి. అప్పుడు శిష్యులు "గురువుగారూ! కోతులు, కోతులు"అని అరచి భయపడి దూరంగా చెల్లాచెదురుగా పరిగెత్తారు .అప్పుడు గురువుగారు శిష్యులకు అవి మనను ఏమి చేయవని ధైర్యం చెప్పి వారిని దగ్గరకు పిలిచి "శిష్యులారా! ఇప్పుడు మీకు మరొక పరీక్ష పెడుతున్నాను . ఈ కోతులను మీరు కర్రతో బెదిరించకుండా, మాటలతో ధ్వని చేయకుండా, రాళ్లతో కొట్టి హింసించకుండా ,వాటితో మాట్లాడకుండా,వాటికి అరటి పండ్లు వేయకుండా, వాటికి మేలు చేస్తూ అవి ఇక్కడ నుంచి వెళ్ళిపోయేలా చేయాలి. ప్రయత్నించండి" అని అన్నాడు. అది విన్న



శిష్యులు "అమ్మో! ఆ కోతులు మమ్ము కరుస్తాయి. అయినా మాట్లాడకుండా, కర్రతో బెదిరించకుండా వాటిని ఎలా పారద్రోలుతాం" అని గురువుగారితో అన్నారు .అప్పుడు గోవిందుడు లోపలి నుండి కొన్ని కొబ్బరి చిప్పలను పట్టుకుని వచ్చి మాట్లాడకుండా ఆ కోతులకు చూపాడు. అవి చెట్టు దిగి గోవిందుడి వద్దకు పరిగెత్తుకొని వచ్చాయి. వెంటనే గోవిందుడు ఆ కొబ్బరిచిప్పలను దూరంగా విసరి వేశాడు. కోతులన్నీ ఒకదాని వెనుక ఒకటి ఆ కొబ్బరి చిప్పల కొరకై పరిగెత్తాయి . ఆ చెట్టు మొత్తం ఖాళీ అయింది .గురువుగారు అది చూసి "శభాష్ గోవిందుడా!" అని అభినందించాడు.

ఇంకాకసారి గురువుగారు శిష్యులతో స్నానానికని నదికి బయలుదేరాడు .అప్పుడు అక్కడ ప్రవహించే నదిలో ఒక వ్యక్తి స్నానం కొరకై నదిలోనికి దిగాడు. ఆ ప్రవాహ వేగానికి దూరంగా అతడు రాయి మీద పెట్టిన గుడ్డలు నీటిలో పడి కొట్టుకుని పోసాగాయి. అప్పుడు ఆ గురువు గారు వారిని పిలిచి " ఒరేయ్!మీరు ఆ నదిలోకి దిగకుండా ఏ కర్ర ,ఇనుప కడ్డీల సాయం కూడా లేకుండా ఆ గుడ్డలను సంపాదించి ఆ మనిషికి అందజేయాలి. "అని అన్నాడు .ఈ పరీక్షకు శిష్యులందరూ తెల్లమొహాలు వేశారు. కానీ గోవిందుడు వెంటనే క్రిందికి పరిగెత్తి ఆ నదిలో ఇదివరకే నీటిలో క్రింది వైపు ఉన్న రవి అను పేరు గల ఒక బాలుని ఆ గుడ్డలు ప్రవాహంలో క్రిందకు కొట్టుకొని వస్తున్నాయని గట్టిగా అరచి వాటిని పట్టుకొమ్మని చెప్పాడు. ఆ గుడ్డలు ఆ బాలుడు పట్టుకొని నీటిలోంచి ఒడ్డుకు వచ్చాడు. గోవిందుడు వాటిని ఆ బాలుని నుండి తీసుకొని నీటిలోని ఆ వ్యక్తిని రమ్మని పిలిచి ఆ గుడ్డలను అతనికి అందజేశాడు. అప్పుడు ఆ గురువుగారు నవ్వి" గోవిందుడా! ఆ బాలుడు ఆ గుడ్డలను నీకు అందించాడు . అందువల్ల నీ గొప్పతనం అందులో ఏమీ లేదు. నీవు ఓడిపోయావు" అని అన్నాడు.

అప్పుడు గోవిందుడు "గురువర్యా! నేను ఓడిపోయినా ఫరవాలేదు.ఆ గుడ్డలు అతనికి అందజేయబడ్డాయి.నాకు అంతే చాలు. మీరు ఆ నదిలోనికి దిగవద్దని అన్నారు. కనుక నేను నదిలోనికి దిగకుండా ఆ బాలుని ప్రవాహంలో కొట్టుకొనిపోతున్న ఆ గుడ్డలను తీసే సాధనంగా మాత్రమే ఉపయోగించుకున్నాను. అందువల్ల మీ షరతులకు లోబడే నేను ప్రయత్నించాను. నాది తప్పైతే మన్నించండి. "అని అన్నాడు. అతని వినయానికి, తెలివికీ, విజయానికి గురువుగారు కరతాళధ్వనులు చేస్తూ" శభాష్ గోవిందా! నీవు తెలివిగలవాడవని ఈ మూడు పరీక్షలలో విజయం సాధించి నిరూపించుకున్నావు" అని అన్నాడు. ఆ మాటలకు గోవిందుడు సంతోషించి గురువు గారు ప్రోత్సాహకరంగా ఇచ్చిన బహుమతిని అందుకున్నాడు .తోటి శిష్యులు కూడా గోవిందుని తెలివికి ఆశ్చర్య పోయి తాము కూడా ప్రశ్నించేతత్వాన్ని ,ఆలోచనా విధానాన్ని,సేవా భావాన్ని అతని ద్వారా తెలుసుకున్నారు.

సంగనభట్ల చిన్న రామకిష్టయ్య, ధర్మపురి.
9908554535

# తెలుగుపాటకు పరిమళం అద్దిన సినారె

( మహాకవి జయంతి సందర్భంగా నివాళి )

కరీంనగర్,జూలై29(ఆర్ఎన్ఎ): తెలుగు సినిమా కవిత్వాన్ని కొత్త పుంతలు తొక్కించిన మహాకవి సి.నారాయణ రెడ్డి. ఆయన ఎన్నో సినిమాలకు అనేక వేల పాటలు రాసారు. కృష్ణశాస్త్రి తరవాత భావుకవితను ప్రస్ఫుటించిన మహామేధావి మన సినారె. తన మధుర కవిత్వంతో మత్తెక్కించిన మహాకవి సి. నారాయణరెడ్డి జయంతి సందర్భంగా ఆయనకు నివాళి. తెలుగు వారికి పరిచయం అక్కర్లేని పేరు సినారె అనే మూడక్షరాలు. తన సాహిత్యంతో అటు పండుతుడికి, ఇటు పామరుడికి దగ్గరైన సాహితీ వేత్త..ఎవరంటే అది ఖచ్చితంగా సినారే అని చెప్పాల్సిందే. తెలుగువాడికి సుప్రభాతం ఆయన పాట. విప్లవ కవిత్వం తెలుగు సాహిత్యాన్ని ఏలుతున్న కాలంలో ఆయన అందుకు విరుద్ధంగా తనదైన ముద్రను వేస్తూ వెళ్లారు. విశ్వనాథ సత్యనారాయణ సంప్రదాయ సాహిత్యానికి పట్టం కడితే, ఆధునిక భావజాలాన్ని పుణికిపుచ్చుకుని తెలుగు కవిత్వంలో సినారె తన ప్రాశస్త్యాన్ని చాటుకున్నారు. కరీంనగర్ జిల్లా హనుమాజీపేటలో మల్లారెడ్డి, బుచ్చమ్మ దంపతులకు జులై 29, 1931లో సి నారాయణ రెడ్డి జన్మించారు. తండ్రి మల్లారెడ్డి రైతు. తల్లి బుచ్చమ్మ గృహిణి. నారాయణ రెడ్డి ప్రాథమిక విద్య గ్రామంలోని వీధిబడిలో సాగింది. బాల్యంలో హరికథలు, జానపదాలు, జంగం కథల వైపు ఆకర్షితుడయ్యాడు. ఉర్దూ మాధ్యమంలో సిరిసిల్లలో మాధ్యమిక విద్య, కరీంనగర్లో ఉన్నత పాఠశాల విద్య అభ్యసించాడు. అప్పట్లో తెలుగు ఒక ఐచ్ఛికాంశంగానే ఉండేది. హైదరాబాదులోని చాదర్‌ఘాట్ కళాశాలలో ఇంటర్మీడియట్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బిఏ కూడా ఉర్దూ మాధ్యమంలోనే చదివారు. ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి తెలుగు సాహిత్యములో పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ, డాక్టరేటు డిగ్రీ పొందారు. విద్యార్థిగా శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో అనేక గ్రంథాలు చదివారు.వందలాది సినిమాలకు వేల సంఖ్యలో సినీ గీతాలు రాశారు. స్వర్గీయ ఎన్టీఆర్ కథానాయకుడిగా విడుదలైన గులేబకావళి కథ సినిమాలో నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని అనే పాటతో సినీరంగ ప్రవేశం చేసిన సినారె ఆపైన సుమారు మూడు వేలకు పైగా పాటలు రచించి సినిమా ప్రేక్షకులను తన కవితా మాధుర్యంతో మైమరిపించారు. చిలిపి కనుల తీయని చెలికాడా..అనగనగా ఒక రాజు అనగనగా ఒక రాణి, నీ ధర్మం నీ సంఘం నీ దేశం నువు మరవొద్దు, జాతిని నీతిని నిలిపిన మహనీయులనే మరవొద్దు. అమ్మను మించి దైవం ఉన్నదా ఆత్మను మించి అద్దమున్నదా.. కంటేనే అమ్మ అని అంటే ఎలా.. ఓ ముత్యాల కొమ్మా...ఓ రాములమ్మా.. తదితర తెలుగు సినిమా పాటలు సినారె ప్రతిభకు తార్కాణాలు. సినిమా పాటల్లో సైతం సాహిత్య విలువలకు పట్టం కట్టి తెలుగు సినీ సాహిత్యంపై చెరగని ముద్ర వేశారు.

# రైతన్నలకు ఆరాధ్య దైవం పెద్దయ్య

తెలంగాణ రైతుల ఆరాధ్య దైవం పెద్దయ్య. చాలా అరుదుగా కనిపించే పెద్దయ్య దేవుడు, తెలంగాణలో ఒకటి రెండు చోట్ల మాత్రమే పూజింపబడుతున్నాడు. ఆయన ప్రధాన నెలవు ఆదిలాబాద్ జిల్లాలో ఉంది.

పెద్దయ్య గుట్ట దండకారణ్యంలో భాగమ్మైన సత్మాల కొండల్లో ఉంది. ఈ కొండలు గోదావరి నది ఎడమ ఒడ్డున తూర్పు పడమరలుగా ఉంటాయి. పెద్దయ్యగుట్ట చూడ్డానికి ఒక నిటారు స్తంభంలా కనిపిస్తుంది. ఎత్తు సుమారు వేయి అడుగులుంటుంది. గుట్టకు ఈశాన్యంగా రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న జీడిగుండంలో పుట్టి ఒక సెలయేరు పారుతున్నది.

దాన్ని దాటగానే ఒక నీటి గుండం కనిపిస్తుంది. ఇక అక్కడి నుండి పవిత్ర స్థలం. పాదరక్షలు లేకుండానే ముందుకు సాగాలి. కొన్ని అడుగులు ఉత్తరం వ్కెపు నడిచాక ప్రధాన గుండం వస్తుంది.

ప్రధాన గుండంలోకి పది అడుగుల ఎత్తు నుండి దూకుతున్న ఒక జలపాతం కనిపిస్తుంది.

పెద్దయ్య అంటే పాండవాగ్రజుడు "ధర్మరాజు". అతని తమ్ముడు భీముడు గోండుల ఆడపడుచు హిడింబిని పెళ్లి చేసుకున్నాడు. కాబట్టి ఆ ప్రదేశం ఇప్పుడు 'పెండ్లి మడుగు'గా ప్రసిద్ధమ్కై ఉంది.

పాండవులు వనవాసం వచ్చినప్పుడు భీముడు ఇక్కడి స్థానిక గిరిజన యువతి హిడింబిని పెళ్లి చేసుకొని, ఘటోత్కచుడు అనే కుమారుణ్ని కని, ఆమెతో ఉన్నన్నాళ్లు ఇక్కడ ఏదులతో (అడవి దున్నలతో) వ్యవసాయం కూడా చేశాడనేది ఇక్కడి ప్రజల కథనం.



పెద్దయ్య గుట్టకు వెళ్లే దారిలో అడవి ప్రారంభమయ్యే చోట ఉంది. దానికి ఉత్తరాన ఫర్లాంగు దూరంలో 'భీముని ఇల్లారి' ఉంది. ఈ ఇల్లారికి పడమరన ఫర్లాంగు దూరంలో 'అర్జు గూడ' ఉంది. అర్జుగూడ అంటే భీముని తమ్ముడు అర్జునుని పేరున వెలిసిన గిరిజన గూడెం. జీడి గుండానికి పైన ఉత్తరాన కొంతదూరంలో కొండలపైన 'అర్జున



లొద్ది' అనే నీటి గుండం కూడా ఉందట. అర్జుగూడకు దక్షిణాన కి.మీ. దూరంలో సామ్‌గూడ ఉంది. నిజానికి అది 'సహ గూడ'. పాండవుల్లో ఒకడ్కైన సహదేవుని పేర వెలసింది. కురుక్షేత్ర యుద్ధంలో పాండవులు కౌరవులపై గెలిచాక సహదేవుడు చేసిన దక్షిణ దిగ్విజయ యాత్రలో 'ఆంధ్రు'లను ఓడించాడని మహాభారతంలో ఉంది. ఇక్కడి గోండుల్లో 'అంధ్' అనే ఒక తెగ ఉంది. ఆనాటి యుద్ధ సమయంలో గోండు



ప్రముఖులు తమ వద్ద ఉన్న బంగారాన్ని ఒక బావిలో పడేశారట. ఆ బావిని ఇప్పటికీ కాంచనబావి లేదా బంగారు బావి అని పిలుస్తారు. ఆ బావి అర్జుగూడకు దక్షిణాన ఫర్లాంగు దూరంలో ఉంది. ఆ బావి ఒడ్డున ఒక స్తంభం వింతగా ఊగుతోంది కాని విరగదు.

ప్రధాన గుండానికి పడమటి దిక్కున "పెద్దయ్య దేవుని గుడి" ఉంది. దీనిని స్థానికంగా ప్రజలు దేవుని ఇల్లారి అంటారు.



అది గోడలు లేని గుడిసె. అందులో ఒక గద్దపై దక్షిణాభిముఖంగా ఏనుగులు, ఎద్దులు, గుర్రాలు, పులుల మట్టిబొమ్మలు అనేకం రెండు అంగుళాల ఎత్తునుండి రెండున్నర అడుగుల ఎత్తు వరకు ఎన్నో ఆకారాలలో ఉన్నాయి. అవన్నీ ఎన్నో ఏండ్ల నుండి భక్తులు సమర్పించినవే. ఈ కాల్చిన మట్టిబొమ్మలు రెండున్నర వేల ఏళ్ల నాటివి. ఇక్కడికి సమీపంలోని కోటిలింగాల, రాయపట్నం తదితర గ్రామాల్లో ఇలాంటివి అనేకం లభించాయి.

పెద్దయ్య దేవుని దగ్గరికి వెళితే తప్పకుండా పంటలు బాగా పండుతాయనే విశ్వాసంతో చుట్టపక్కల వందలాది గ్రామాల రైతులు వర్షాకాలం ప్రారంభంలో, పునాసలప్పుడు (విత్తేటప్పుడు), పంట కోతలప్పుడు అక్కడికి తప్పకుండా వెళ్లి వస్తారు.

దేవుడికి దండం పెట్టి పసుపు కుంకుమలు సమర్పించి గొర్రెలు, మేకలను బలి ఇస్తారు. దేవుడికిచ్చే ఆ జంతుబలి వల్ల తమ పంటలు సమృద్ధిగా పండుతాయని రైతులు భావిస్తారు. గోండు పూజారులు లేదా నాయకపోడ్ పూజారులు మంత్రించి ఇచ్చిన పసుపు కుంకుమలను తీసికెళ్లి, తమ పంట పొలాలపై చల్లుకుంటారు. తద్వారా తమ పంటలకు కీటకాల బారి నుండి రక్షణ లభిస్తుందని నమ్మతారు.

పెద్దయ్య దేవుడి దగ్గర గతంలో గోండులు పూజారులుగా ఉండేవారట. ఇప్పుడు నాయకపోడ్‌లు పూజారులుగా ఉన్నారు. పూజారి మాత్రమే ఇక్కడి ఇల్లారిలోని దేవుడికి దండం పెట్టుకొని పూనకంతో నిట్టనిలువున్న పెద్దయ్య గుట్టను అవలీలగా ఎక్కుతాడు. అదీ పది నిమిషాల సమయంలోనే. ఎక్కుతున్నప్పుడు రెండు మూడు చోట్ల మాత్రమే మనకు కన్పిస్తాడు. ఇతరులెవరూ ఈ గుట్టను ఎక్కలేరు. గుట్ట ఎత్తును చూసేటప్పుడు రైతుల తలపాగలు (రుమాళు ్లు), కళ్లద్దాలు తల వెనక్కి పడిపోతాయి.

పెద్దయ్య గుట్ట పైన దైవ సన్నిధి నుండి పూజారి పసుపు కుంకుమలు, సీజన్‌లో పండే పంట గొలుకలను తీసుకొస్తాడు. గుట్ట దిగి ఇల్లారిలోకి వచ్చాక, రైతులకు ఆ సీజన్‌లో ఏ రంగు గల ధాన్యం ఎక్కువ పండుతుందో, వర్షాల స్థితి గతులు ఎలా ఉంటాయో, ఏ ఏ పంటలకు ఎలాంటి వ్యాధులు వస్తా యో తదితర విషయాల గురించి వివరించి, వారికి





పొలాలపై చల్లుకోమని పసుపు కుంకమలను పంచిపెడతాడు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# లోన్‌యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండండి

వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయండి

నెల్లూరు,జూలై29(ఆర్ఎన్ఎ): లోన్ యాప్ ఆగడాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డిసూచించారు. యాప్‌ల ద్వారా లోన్‌లు తీసుకుని చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. ముత్తుకూరులో గడపగడపకు కార్యక్రమంలో ఉండగా 79 కాల్స్ తన నంబర్?కు వచ్చాయని తెలిపారు. లోన్ తీసుకున్న అశోక్ కుమార్ అనే వ్యక్తి ప్రత్యామ్నాయ నంబర్‌గా తన సెల్ నంబర్ ఇవ్వడంతో సదరు లోన్ యాప్ ప్రతినిథులు పలుమార్లు తనకు ఫోన్ చేశారని చెప్పారు. ఇదే విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నలుగురిని అరెస్ట్ చేశారని చెప్పారు. లోన్ యాప్ నిర్వాహకులు ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే పోలీసులకు లేదా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

సంకుచిత రాజకీయాల కోసమే

# ఐటీఐఆర్ రద్దు

మొదటిపేజీ తరువాయి..

రాజకీయంగా వారితో విభేదిస్తున్నామన్న ఒకే ఒక్క కారణంతో హైదరాబాద్ ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేసి.. మోదీ ప్రభుత్వం తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ప్రాజెక్టు రద్దుతో హైదరాబాద్ ఐటీ పరిశ్రమ మరింత ఎదిగే అవకాశాన్ని కోల్పోయిందన్న కేటీఆర్, ప్రస్తుతం హైదరాబాద్ ఐటీ పరిశ్రమ సాధిస్తున్న ప్రగతికి కేంద్రం చేసింది ఏమీ లేదన్నారు.ఐటీఐఆర్ రద్దుతో ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో తెలంగాణకు జరిగిన నష్టంపై వివరణ ఇవ్వాలని కేటీఆర్ ఇమాండ్ చేశారు. కేంద్రంలోని వివిధ శాఖలు ప్రవేశ పెట్టిన స్మార్ట్ సిటీ, ఇండస్ట్రియల్ కారిడార్లను తెలంగాణకు మంజూరు చేసినందుకే ఐటీఐఆర్‌ను రద్దు చేశామని కేంద్రం చెప్పడం వారి ఇంటలెక్చువల్ బ్యాంకురప్టసీకి నిదర్శనమని కేటీఆర్ మండిపడ్డారు. కనీసం ఐటీఐఆర్ రద్దుకు కేంద్రం పెర్కొంటున్న అయా పథకాల్లలోనూ తెలంగాణకి దక్కింది ఏం లేదన్నారు. ఐటీ పరిశ్రమ బలోపేతం కోసం ప్రత్యేకంగా ప్రారంభించిన పథకాన్ని ఇతర రంగాల్లోని కార్యక్రమాలను చూపి రద్దు చేయడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికున్న విధానపరమైన నిబద్ధతకు నిదర్శనమని ఎద్దేశా చేశారు. బీజేపీ అధికారంలో ఉన్న గుజరాత్, ఉత్తరప్రదేశ్‌కు లెక్కలేనన్నీ కేంద్ర పథకాలను మంజూరు చేసుకుంటూ, తెలంగాణకు వస్తున్న చారానా, ఆఠానా మందం పనులను కూడా సాకుగా చూపెట్టడం దారుణమన్నారు. ఐటీఐఆర్‌కు ప్రత్యామ్నాయంగా హైదరాబాద్ ఐటీ పరిశ్రమకు మోదీ ప్రభుత్వం ఇచ్చిందేంటో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 2008 లో కేంద్రంలో అధికారంలో ఉన్న అప్పటి ప్రభుత్వం హైదరాబాద్ ఐటీఐఆర్ ఏర్పాటు ప్రతిపాదన చేసి, 2013లో దానికి ఆమోదం తెలిపినా, అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచే తెలంగాణకు శనిలా దాపురించిన మోదీ ప్రభుత్వం ఎన్నో ప్రాజెక్టులు, విభజన హామీల మాదిరే హైదరాబాద్ ఐటీఐఆర్‌ను కూడా మూలకుపెట్టిందని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు తాను కూడా వివిధ సందర్భాల్లో ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీతో పాటు కేంద్ర మంత్రులను ఐటీఐఆర్ గురించి అడిగామన్న కేటీఆర్, ఎన్నిసార్లు కోరినా తోలుమందం కేంద్ర ప్రభుత్వంలో చలనం రాలేదన్నారు. మోదీ ప్రభుత్వ నిష్క్రియా పరత్వాన్ని గుర్తించినంకనే ఐటీఐఆర్ ప్రాజెక్టుకు సమానస్థాయిలో హైదరాబాద్ ఐటీకి అవసరమైన ఏదైనా పథకాన్ని ప్రకటించాలని కనీసం 50సార్లు కేంద్రాన్ని కోరమన్నారు. అయినా కూడా మోదీ ప్రభుత్వం హైదరాబాద్ ఐటీ ఈకో సిస్టమ్‌కు నయా పైసా మందం సహాయం చేయలేదని కేటీఆర్ విమర్శించారు. కేంద్రానికి హైదరాబాద్ ఐటీ పరిశ్రమ అభివృద్ధిపైన చిత్తశుద్ధి లేకనే, ఐటీఐఆర్‌కు ప్రత్యామ్నాయం చూపలేదని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనాలోచిత, అసంబద్ధ నిర్ణయాలైన నోట్ల రద్దు, కరోనా లాక్ డౌన్, పాలసీ పారలసిస్‌లతో ఏర్పడ్డ ఆర్థిక, సామాజిక సంక్షోభంలోనూ దేశ సగటును మించిన అద్భుతమైన ప్రగతిని తెలంగాణ ఐటీ పరిశ్రమ సాధించిందన్నారు. ఒకవేళ ఐటీఐఆర్ ప్రాజెక్టు కనుకే ఉండి ఉంటే ఈ ఏడు సంవత్సరాల్లో హైదరాబాద్ ఐటీ ఎకో సిస్టం ఆకాశమే హద్దుగా అద్భుతంగా ఎదిగేదన్నారు. హైదరాబాద్ ఐటీఐఆర్ ప్రాజెక్టుకు తాము చేస్తున్న ధోఖాను కప్పిపుచ్చుకునేందుకు బీజేపీ గల్లీ లీడర్లు పూటకో మాట మాట్లాడి ఇన్ని రోజులు పబ్బం గడుపుకున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. ఈ ఎనిమిది సంవత్సరాల నుంచి తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న మోదీ ప్రభుత్వం, రాజకీయంగా తమకు ప్రయోజనం కాదన్న ఏకైక కారణంతోనే ఐటీఐఆర్‌ను రద్దుచేసిందని కేటీఆర్ ఆరోపించారు. ఆధునిక భారత్ ను నిర్మించడంపై తమకున్న విధానపర అశక్తతను పార్లమెంట్‌లో ఒప్పుకుని తెలంగాణ ఐటీ గ్రాడ్యుయేట్లు, వృత్తి నిపుణులు, యువతకు మోదీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై ఇక్కడి ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నా.. ప్రధాని మోదీలో చలనం రావడం లేదని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అద్భుతంగా పురోగమిస్తున్న తెలంగాణ ఐటీ రంగ ప్రగతిని అడ్డుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్న మోదీ ప్రభుత్వ నికృష్ట రాజకీయానికి ఈ మధ్యనే ప్రకటించిన సాఫ్ట్ వేర్ పార్కులే సాక్ష్యం అన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, బీహార్, పంజాబ్, జార్ఖండ్, కేరళ రాష్ట్రాలకు సాఫ్ట్ వేర్ పార్క్‌లను కేటాయించిన కేంద్రం, తెలంగాణకు మరోసారి అన్యాయం చేసిందన్నారు. ఈ విషయంలోనూ పలుమార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేసినా స్పందన లేదన్నారు. దేశవ్యాప్తంగా 22 సాఫ్ట్‌వేర్ పార్కులను ప్రకటించి తెలంగాణకు మొండిచేయి చూపడం బీజేపీ ప్రభుత్వానికి తెలంగాణ పట్ల ఉన్న చిన్నచూపునకు నిదర్శనమన్నారు. ఒకవైపు ఐటీఐఆర్, సాఫ్ట్‌వేర్ పార్కుల్లో తెలంగాణకు స్థానం ఇవ్వని కేంద్రం, తాజాగా ప్రపంచంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్ టీ హబ్ -2 నిర్మాణాన్ని రూ.450 కోట్లతో పూర్తి చేస్తే, దానికి కేంద్రం నుంచి పైసా సహాయం లేదన్నారు. యువతకు ఉపాధి కల్పించే విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ముందుచూపు లేదని, యువతకు ఉపాధి కల్పణ, సంపూర్ణ సహాయ నిరాకరణ, వివక్ష చూపుతున్నఉపాధి కల్పనలో తెలంగాణ ముందువరుసలో ఉన్న విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. ఇప్పటికైనా దేశ ఐటీ రంగానికి దిక్సూచిగా ఎదుగుతున్న తెలంగాణ ఐటీ రంగానికి కేంద్రం ప్రత్యేకంగా ఐటీఐఆర్‌కు సమానంగా ఒక పథకాన్ని లేదా ప్యాకేజీ ప్రకటించి



శిక్షణ రంగాల్లో కేంద్రం విఫలం అయిన విషయాన్ని దేశంలోని యువత, నిరుద్యోగులు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఇలా తెలంగాణ ఐటీ రంగంతోపాటు, అన్ని అంశాల్లో రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న కేంద్రం విధానాలను ఇక్కడి యువత గమనించాలని కోరారు. మరోవైపు కేంద్రం సంపూర్ణ సహాయ నిరాకరణ, వివక్ష చూపుతున్న ఉపాధి కల్పనలో తెలంగాణ ముందువరుసలో ఉన్న విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇప్పటికైనా దేశ ఐటీ రంగానికి దిక్సూచిగా ఎదుగుతున్న తెలంగాణ ఐటీ రంగానికి కేంద్రం ప్రత్యేకంగా ఐటీఐఆర్‌కు సమానంగా ఒక పథకాన్ని లేదా ప్యాకేజీని ప్రకటించి తెలంగాణ పట్ల తమ నిబద్ధత చాటుకోవాలని కేటీఆర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వ తీరుతో హైదరాబాద్ ఐటీ పరిశ్రమ మరింతగా ఎదిగే అవకాశాన్ని కోల్పోయిందన్నారు. యువతకు ఉపాధి కల్పించే విషయంలో కేంద్రంలోని భాజపా ప్రభుత్వానికి ముందుచూపు లేదన్న కేటీఆర్... ఉపాధికల్పన, శిక్షణారంగాల్లో కేంద్రం విఫలమైన విషయాన్ని దేశంలోని యువత, నిరుద్యోగులు గమనిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా యువత మేలుకో... తెలంగాణ ఐటీరంగంతో పాటు అన్ని అంశాల్లోనూ రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఇక్కడి యువత గమనించాలని మంత్రి కోరారు. కేంద్రం తెలంగాణ పట్ల తమ నిబద్ధత చాటుకోవాలని కేటీఆర్ సూచించారు. కాలికి గాయం కావడంతో ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న రాష్ట్ర మంత్రి కేటీఆర్ ట్విటర్ వేదికగా కేంద్రంపై మరోసారి విరుచుకు పడ్డారు. మోదీ సర్కార్ ప్రణాళికా లోపంతో దేశీయంగా బొగ్గు కొరత ఏర్పడిందని విమర్శించారు. మోదీకి ముందుచూపు లేకపోవడం వల్ల 10 రెట్లు ఎక్కువ విలువైన విదేశీ బొగ్గును దిగుమతి చేసుకోక తప్పని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. తరచూ ట్విటర్‌లో కేంద్ర విధానాలను ఎండగట్టే మంత్రి.. విశ్రాంతి సమయంలోనూ కేంద్రంపై ట్వీట్ వార్ కొనసాగించారు. ట్విటర్ వేదికగా.. మరోసారి మోదీ సర్కార్‌పై ధ్వజమెత్తారు. బొగ్గు విషయంలో కేంద్ర ప్రభుత్వ విధానంపై వ్యంగ్యంగా స్పందించారు. మోదీ సర్కార్ ప్రణాళికా లోపం.. ముందుచూపు లేక దేశీయంగా బొగ్గు కొరత ఏర్పడిందని కేటీఆర్ విమర్శించారు. దీంతో 10 రెట్లు ఎక్కువ విలువైన విదేశీ బొగ్గును దిగుమతి చేసుకోక తప్పనిసరి పరిస్థితి నెలకొందన్నారు. బొగ్గు దిగుమతి చేసుకోవడంతో తదుపరి విద్యుత్ టారిఫ్ పెరుగుతుందన్న మంత్రి... ఇందుకు ఎవరికి కృతజ్ఞతలు చెప్పాలో తెలుసా అంటూ ట్వీట్ చేశారు. ఇదే సమయంలో దేశంలో మరో వందేళ్లకు సరిపడా బొగ్గు నిల్వలున్నాయని మంత్రి కేటీఆర్ వెల్లడించారు.

## నందనంలో నీరా ఉత్పత్తి కేంద్రం

శంకుస్థాపనచేసిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

నీరా మత్తు పానీయం కాదని మంత్రి భరోసా



యాదాద్రి భువనగిరి,జూలై29: భువనగిరి మండలం నందనం గ్రామంలో రాష్ట్రంలోనే తొలి నీరా ఉత్పత్తుల కేంద్రానికి ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ. 8కోట్లతో నిర్మాణానికి శంకుస్థాపన చేయగా.. ఐదునెలల్లో అందుబాటులోకి తేవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కులవృత్తులను ఆర్థికంగా బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. పలు జిల్లాల్లో నాలుగు నీరా సేకరణ కేంద్రాలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో ఆయా జిల్లాలోని గీత కార్మికులు అందరూ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు అవకాశాలున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నీరా తాటి, ఈత చెట్ల నుంచి లభించే ప్రకృతి సిద్ధమైన పానీయమని, సూర్యాస్తమయం నుంచి సూర్యోదయం వరకు మాత్రమే సేకరిస్తారని, ఇందులో ఆల్కహాల్ ఉండదు కాబట్టి మత్తుపానీయం కాదన్నారు. అందరూ అన్నివేళల్లో తాగవచ్చని, దీంట్లో ఆరోగ్యానికి కావాల్సిన అన్ని రకాల సహజ సిద్ధమైన ప్రొటీన్లు, అమైనో ఆమ్లాలు, విటమిన్లు, ఖనిజ లవణాలు, ఆరోగ్యానికి అవసరమయ్యే బ్యాక్టీరియా పుష్కలంగా ఉంటుందన్నారు. నీరా రోగనిరోధకశక్తిని పెంచుతుందని, రక్తపోటును అదుపులో ఉంచుతుందని, మూత్రపిండాల్లో రాళ్లను కరిగిస్తుందన్నారు. క్యాన్సర్, కాలేయ సంబంధిత రోగాలను నయం చేస్తుందన్నారు. ఎముకలు బలపడుతాయని, మలబద్ధకాన్ని నివారించి జీర్ణశక్తిని పెంచుతుందని, మైగ్రేన్, తలనొప్పి తగ్గిస్తుందన్నారు. కంటిచూపును, చర్మ సౌందర్యాన్ని మెరుగుపరుస్తుందని, ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుతుందన్నారు. నీరాతో పాటు కొన్ని తాటి ఉత్పత్తులను కూడా తయారు చేస్తామన్నారు. తాటి, ఈత బెల్లం, తాటి, ఈత సిరప్, పామ్ బూస్ట్, పామ్ గ్రాన్యుల్స్, తాటి ఫలాలు, ముంజలు, గేగులు, ఈతపండ్లతో చాలా లాభాలు ఉన్నాయని వివరించారు. జిల్లాలో హరితహారంలో భాగంగా అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మాట్లాడుతూ నీరా ఉత్పత్తి కేందానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా జిల్లా గీత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. పాల సేకరణ కేంద్రాల మాదిరిగానే ముందు ముందు నీరా సేకరణ కేంద్రాలు వస్తాయన్నారు. 319 మంది నీరా సేకరణలో శిక్షణ ఇచ్చినట్లు , 12 మాస్టర్స్‌కి సైతం శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. నీరా సేకరణ కేంద్రాలు నాలుగు మాత్రమే మంజూరు చేశారని , జిల్లాకు పది అయినా ఉండాలని, ఆలేరు నియోజకవర్గానికి ఆరు నీరా సేకరణ కేంద్రాలు మంజూరు చేయాలని ఆమె మంత్రిని కోరారు. కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విదేశాల్లో మరణిస్తే ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన ఎందుకు వర్తించదు?

-వలస కార్మిక నాయకుడు మంద భీంరెడ్డి

హైదరాబాద్ జూలై 29 (ప్రజా మంటలు) : కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలలో ఉన్న లొసుగులను న్యూ ఢిల్లీ లో జరిగిన ఐఎల్ఓ సమావేశంలో మంద భీంరెడ్డి ప్రశ్నించారు.గల్ఫ్ దేశాలలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు ఈ ఇన్సూరెన్స్ వర్తించడం లేదని ఢిల్లీలో శుక్రవారం జరిగినహొ ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సదస్సులో వలస కార్మిక నాయకుడు మంద భీంరెడ్డి ప్రస్తావించారు.

సామాజిక భద్రతలో భాగంగా భారత ప్రభుత్వం 'ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన' అనే ప్రమాద బీమా - పిఎంఎస్బివై (ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్) పథకాన్ని ప్రవేశ పెట్టింది.



ప్రమాదవశాత్తు మరణించినా, ప్రమాదం వలన శాశ్వత అంగవైకల్యం సంభవించినా రూ.2 లక్షల బీమా చెల్లిస్తారు . సేవింగ్స్ బ్యాంకు ఖాతాదారుల నుండి 'ఆటో డెబిట్' పద్ధతిలో వత్సరానికి రూ.20 ప్రీమియంను కట్ చేసుకొని పిఎంఎస్బివై పథకాన్ని వర్తింపజేస్తారు. ప్రతి సంవత్సరం పాలసీని రేనివల్ చేసుకోవాలి. ఈ-శ్రమ్ కార్డుదారులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నారు. 18 నుండి 70 సంవత్సరాల వయస్సు వారికి ఈ పాలసీ వర్తిస్తుంది.

భారతదేశ భూభాగంలో ప్రమాదవశాత్తు మరణించిన వారికి మాత్రమే ఈ పాలసీ వర్తిస్తుందని ఇటీవల యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ఒక క్లెయిమ్ ను తిరస్కరించిన విషయాన్ని భీంరెడ్డి సభ దృష్టికి తెచ్చారు.హఈ పథకం గల్ఫ్ లో మరణించిన కార్మికులకు కూడా వర్తింపచేయల ఈ ఆయన కోరారు.

## ఎమ్మెల్యే ముత్తిరెడ్డిపై చర్య తీసుకోవాలి

మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య డిమాండ్

జనగామ,జూలై 29: ప్రజలను ఓట్ల కోసం ఇప్పటి నుంచే బెదిరిస్తున్నారనడానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి వ్యాఖ్యలే నిదర్శనమని పిసిసి మాజీచీఫ్ పొన్నాల లక్ష్మయ్య అన్నారు. బహిరంగంగానే దళితబంధుపై ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తూ దీనిని ఒక ఎన్నికల పథకంగా వాడుకోవడం దారుణమన్నారు. దీనిపై ఇసి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎమ్మెల్యే ముత్తిరెడ్డిపైనా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ వ్యాఖ్యలు చేసినందుకు ముత్తిరెడ్డి క్షమాపణలు చెప్పాలన్నారు. తెలంగాణ సోయి ఉన్నోళ్లకే దళితబంధు ఇస్తామని, కేసీఆర్‌కు ఓట్లు వేస్తామన్న వారికే అవకాశం కల్పిస్తామని, ఇందులో దాపరికం ఏమాత్రం లేదని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కొమురవెల్లి మండల సమావేశంలో వ్యాఖ్యలు చేశారు. తమ గ్రామస్థులకు దళితబంధు అందలేదని, అర్హులకు వర్తింపజేయాలని రాంసాగర్ సర్పంచ్ తాడూరు రవీందర్ ఎమ్మెల్యేను కోరగా దీనికి ముత్తిరెడ్డి స్పందిస్తూ.. తెలంగాణ సోయి ఉన్నోళ్లు గ్రామంలో ఉంటే వాళ్ల పేర్లు పంపించాలన్నారు. గతంలో లేని విధంగా నీళ్లు, విద్యుత్తు ఇస్తున్నామని, ఆడ బిడ్డ పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి, ప్రసూతికి కేసీఆర్ కిట్ ఇవ్వడంతో పాటు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో తెలంగాణ సోయి ఉండి, సీఎం కేసీఆర్‌కు ఓట్లు వేస్తామన్నవారికి అవకాశం కల్పిస్తామని, ఇందులో దాపరికం ఏమీ ఉండదని ఎమ్మెల్యే అనడం చర్చనీయాంశంగా మారింది. ఈ మొత్తం వ్యవహారంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం డిమాండ్ చేసింది. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామ సర్పంచ్‌ను సమావేశంలో... 'కేసీఆర్‌కు ఓట్లు వేస్తేనే దళిత బంధు నువ్వు నోరు మూసుకుని కుర్చో' అని అవమానించిన ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు.

## ద్రౌపది ముర్ముపై అధీరం రంజన్ వ్యాఖ్యలు

హైదరాబాద్,జూలై29: రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముపై కాంగ్రెస్ ఎంపీ అధీర్ చౌదరి వ్యాఖ్యలకు నిరసనగా నగరంలోని ఖైరతాబాద్ పీజేఆర్ సర్కిల్‌లో బీజేపీ వినూత్నరీతిలో నిరసన చేపట్టింది. గిరిజన మహిళలు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాష్ట్రపతి ముర్ముకు మద్దతుగా గిరిజన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ద్రౌపది ముర్ముకు, దేశ ప్రజలకు సోనియా గాంధీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతిని అవమానించడమంటే దేశ ప్రజలను అవమానించటమే అని అన్నారు. ఎంపీ అధీర్ రంజన్ చౌదరికి కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. సోనియా గాంధీ క్షమాపణలు చెప్పేవరకు నిరసనలు కొనసాగుతాయని బీజేపీ నేత పల్లపు గోవర్ధన్ స్పష్టం చేశారు.

## బిడ్డ ఇంటిపేరును నిర్ణయించే హక్కు తల్లిదే

బిడ్డను దత్తత తీసుకునే హక్కు కూడా తనదే

భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు

న్యూఢిల్లీ,జూలై29: పిల్లల ఇంటిపేరును నిర్ణయించే హక్కు కన్న తల్లికి ఉంటందని భారత సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మహిళ మొదటి భర్త చనిపోయిన తరువాత కూడా బిడ్డను తన చెంతకు చేర్చుకోకుండా తండ్రి ఇంటిపేరు పునరుద్ధరణకు సంబంధించిన లాంఛనాలను పూర్తి చేయాలని ఓ తల్లికి 2014లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీం కోర్టు పక్కన పెట్టింది. మహిళ మొదటి భర్త 2006లో తన బిడ్డకు



నిరోధించలేమని స్పష్టం చేసింది. న్యాయమూర్తులు దినేష్ మహేశ్వరి, కృష్ణ మురారీలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. 'తల్లి మాత్రమే బిడ్డకు సహజ సంరక్షకురాలిగా ఉండటం వల్ల బిడ్డ ఇంటిపేరును నిర్ణయించే హక్కు ఉంటుంది. బిడ్డను దత్తత తీసుకునే హక్కు కూడా ఆమెకు ఉంటుంది' అని ధర్మాసనం పేర్కొంది. గీతా హరిహరన్ అండ్ అర్స్ వర్సెస్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇతరుల కేసులో.. హిందూ మైనారిటీ, దత్తత చట్టం, 1956. సెక్షన్ 6 ప్రకారం మైనర్ పిల్లల సహజ సంరక్షకురాలిగా తల్లి హక్కును బలపరుస్తూ, తండ్రితో సమానమైన స్థానానికి సైతం ఉన్నత న్యాయస్థానం కల్పించింది. బెంచ్ తరపున తీర్పును వెలవరించిన జస్టిస్ మురారి.. 'మహిళ మొదటి భర్త మరణించిన తరువాత, బిడ్డకు ఏకైక సహజ సంరక్షకుడిగా తల్లి ఉంటుంది. మరో పెళ్లి తరువాత ఆ బిడ్డను తల్లి తన కొత్త కుటుంబంతో చేర్చుకోకుండా చట్టబద్ధంగా నిరోధించలేము. కొత్త కుటుంబంలో పిల్లల ఇంటి పేరును నిర్ణయించే హక్కు ఆ తల్లికి ఉంటుంది.' అని స్పష్టం చేశారు. 'ఇంటిపేరు అనేది ఒక వ్యక్తి, ఆ వ్యక్తి కుటుంబంలోని ఇతర సభ్యులతో పంచుకునే పేరును సూచిస్తుంది. ఇది వంశాన్ని సూచించడమే కాకుండా కేవలం చరిత్ర, సంస్కృతి, వంశం నేపథ్యంలో అర్థం చేసుకోకూడదు. పిల్లల భవిష్యత్ కోసం అనే భావనతో పాటు సామాజిక వాస్తవికతకు సంబంధించి ఉంటాయి. ఇంటిపేరు సజాతీయత కుటుంబాన్ని సృష్టించడానికి, నిలబెట్టడానికి, ప్రదర్శించడానికి ఒక మోడ్‌గా ఉద్భవించింది' అని బెంచ్ పేర్కొంది. పిల్లల ఇంటిపేరు, కేవలం రెండున్నరేళ్ల వయసులో మరణించాడు. ఆమె 2007లో మళ్లీ పెళ్లి చేసుకుంది. అయితే, పిల్లవాడి తాతలు, తండ్రి వైపు నుండి బంధువులు.. పిల్లవాడు తన వారసత్వమైన తండ్రి ఇంటిపేరును ఉపయోగించడానికి అనుమతించాలని కోర్టును కోరారు. అసలు తండ్రి పేరు చూపాలని, లేనిపక్షంలో ఆ మహిళ రెండో భర్త పేరును సవతి తండ్రిగా పేర్కొనాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

అయితే, హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ ఆ మహిళ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జూలై 2019లో పిల్లాడి సవతి తండ్రి.. రిజిస్టర్డ్ ద్వారా దత్తత తీసుకున్నారు. అయితే, డాక్యుమెంట్లలో మహిళ భర్త పేరును సవతి-తండ్రిగా చేర్చాలని హైకోర్టు ఆదేశించింది. దీనిపై తాజాగా సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ నిర్ణయం.. క్రూరమైనదని, అది పిల్లల మానసిక ఆరోగ్యం, ఆత్మగౌరవంపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయంపై అత్యున్నత న్యాయస్థానం క్లారిటీ ఇచ్చింది. "పిల్లవాడికి పేరు ఎంత ముఖ్యమో.. సర్ నేమ్ కూడా అంతే ముఖ్యం. ఆ సర్‌నేమ్‌లో వ్యత్యాసం ఉండటం అనేది.. కుటుంబం నుంచి అతన్ని వేరు చేస్తున్నట్లుగానే ఉంటుంది. దత్తత వ్యవహారాన్ని నిరంతరం గుర్తు చేస్తుంది. అతనికి, అతని తల్లిదండ్రుల మధ్య సున్నితమైన, సహజమైన సంబంధానికి ఆటంకం కలిగిస్తుంది.' అని జస్టిస్ మురారి అన్నారు. 'పునర్వివాహం చేసుకున్న తర్వాత, బిడ్డకు తన భర్త ఇంటిపేరును ఇవ్వడం, బిడ్డను తన భర్తకు దత్తత ఇవ్వడాన్ని అసాధారణంగా ఏమీ చూడటం లేదు.' అని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది.

## భారత్‌లో తొలి బులియన్ ఎక్స్ఛేంజ్

ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

అహ్మదాబాద్‌జూలై29: భారత తొలి బులియన్ ఎక్స్ఛేంజ్- 'ఇండియా ఇంటర్నేషన్ బులియన్ ఎక్స్ఛేంజ్ 'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. 2020 కేంద్ర బడ్జెట్‌లో దీని ఏర్పాటుపై సర్కార్ ప్రకటన చేసింది. అది ఇప్పుడు కార్యరూపం దాల్చింది. ఇప్పటికే ఎక్స్ఛేంజ్‌లో వర్తకులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అలాగే భౌతిక




బంగారం, వెండిని నిల్వ చేయడానికి కావాల్సిన మౌలికవసతులనూ ఏర్పాటు చేశారు. మొత్తం 56 మంది అర్హతగల నగలవ్యాపారులు %××దీశ%లో నమోదు చేసుకున్నారు. వీటిలో మలబార్ గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్, టైటన్ కంపెనీ లిమిటెడ్, బెంగళూరు రిఫైనరీ ప్రైవేట్ లిమిటెడ్, ఆర్‌బీజెడ్ జెవెల్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్, జవేరీ అంట్ కంపెనీ లిమిటెడ్ వంటి ప్రముఖ సంస్థలు ఉన్నాయి. ఇప్పటికే బంగారం దిగుమతులకు సంబంధించి %××దీశ%లో ట్రయల్ ట్రాన్సాక్షన్స్ ప్రారంభమయ్యాయి. గిఫ్ట్ సిటీలో ఎంత బంగారాన్ని నిల్వ చేయొచ్చు?దాదాపు 125 టన్నుల బంగారం, 100 టన్నుల వెండిని నిల్వ చేసేందుకు గిఫ్ట్ సిటీలో వసతులు ఏర్పాటు చేశారు. దానికి కావాల్సిన మౌలిక వసతులను భారత్ సహా కొన్ని అంతర్జాతీయ కంపెనీలు అందించాయి. ఇంకా కొంత పని పూర్తి చేయాల్సి ఉంది. పండగల సీజన్ వంటి ప్రత్యేక సందర్భాలను దృష్టిలో ఉంచుకొని ముందుగానే దిగుమతి చేసుకునే వారి కోసం ఎక్స్ఛేంజీలో నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

995 స్వచ్ఛత గల 1 కేజీ బంగారం, 999 స్వచ్ఛత గల 100 గ్రాముల బంగారం తొలుత %××దీశ%లో ట్రేడ్ కానున్నాయి. ప్రస్తుతానికి లావాదేవీ జరిగిన రోజే దాన్ని సెటిల్ చేసేస్తారు. తర్వాత దీన్ని టీం2.. అంటే ఆర్డర్ ఎగ్జిక్యూట్ అయిన రెండు రోజుల తర్వాత ఫండ్స్‌ను సెటిల్ చేస్తారు. యూఏఈ గోల్డ్, 12.5 కిలోల పెద్ద బంగారు కడ్డీలు కూడా భవిష్యత్తులో ట్రేడ్ కావొచ్చని అంచనా. తర్వాతి దశల్లో వెండిని కూడా ట్రేడ్ చేయనున్నట్లు సమాచారం.

### కాంగ్రెస్ అవినీతికి పాల్పడితే దేశం ఉండేదా

తిరుమల,జూలై29: దేశాన్ని ఎక్కువకాలం పరిపాలించిన కాంగ్రెస్ అవినీతికి పాల్పడి ఉంటే దేశంలో ఏదీ మిగిలేది కాదని కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్ అన్నారు. తిరుమల వేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. దేశంలో కక్షసాధింపు రాజకీయాలు లేకుండా చూడాలని శ్రీవారిని కోరుకున్నట్టు తెలిపారు. సోనియాగాంధీ కుటుంబాన్ని అప్రతిష్ట పాలు చేయడానికే ఈడీ పేరుతో రోజుల తరబడి విచారణ చేస్తున్నారని విమర్శించారు. ఎక్కడా ఒక్క రూపాయి కూడా నగదు లావాదేవీలు జరక్కపోయినప్పటికీ కక్షసాధింపుతో వేధిస్తున్నారని దుయ్యబట్టారు. సామాన్యులు బతికే పరిస్థితి లేకుండా పాలు, పెరుగు, డీజల్, పెట్రోల్, గ్యాస్‌లపై జీఎస్టీ పేరుతో జరుగుతున్న దోపిడీని ప్రజలు గుర్తించాలని సూచించారు.

## అంతర్జాతీయ ఈవెంట్ల ప్రచార పోస్టర్ల వివాదం

రాష్ట్రపతి, ప్రధాన మంత్రి ఫొటోలు ప్రచురించాల్సిందే

చెన్నై,జూలై29: చెస్ ఒలింపియాడ్ సహా అన్ని అంతర్జాతీయ ఈవెంట్ల ప్రచార పోస్టర్లలో రాష్ట్రపతి, ప్రధాన మంత్రి ఫొటోలను తప్పనిసరిగా ముద్రించాలని మద్రాస్ హైకోర్టు ఆదేశించింది. రాష్ట్రంలో ఏదైనా అంతర్జాతీయ కార్యక్రమానికి ఆతిథ్యమిస్తే, ఆ కార్యక్రమంలో పాల్గొనే ప్రతినిధుల పేర్లను ప్రచురించాలని తెలిపింది. రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి ఫొటోలతో కూడిన ప్రకటనలకు ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రతవహించాలని జిల్లా పరిపాలనా యంత్రాంగాన్ని ఆదేశించింది. ఒకవేళ ఈ ప్రకటనలకు ఏదైనా నష్టం జరిగితే అందుకు బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపింది. రాష్ట్రాన్ని పరిపాలించే ప్రభుత్వం ఏదైనప్పటికీ, వీరి ఫొటోలను అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అడ్వర్టయిజ్‌మెంట్లలోనూ ముద్రించాలని తెలిపింది. చెస్ ఒలింపియాడ్‌కు సంబంధించి అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో ఇచ్చే ప్రకటనల్లో రాష్ట్రపతి, ప్రధాన మంత్రి ఫొటోలను ప్రచురించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. చెస్ ఒలింపియాడ్ ప్రకటనల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫొటోను ప్రచురించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ఈ ఆదేశాలిచ్చింది. 4వ చెస్ ఒలింపియాడ్ ప్రకటనల పోస్టర్లలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బొమ్మను ప్రచురించకపోవడంపై బీజేపీ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పోస్టర్లకు మోదీ ఫొటోను అతికిస్తున్నారు. మోదీ బొమ్మ ఉన్న పోస్టర్‌పై సిరా జల్లిన ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. 44వ ఒలింపియాడ్ జూలై 28న ప్రారంభమైంది, వచ్చే నెల 10 వరకు జరుగుతుంది. ఈ ఈవెంట్ మన దేశంలో జరగడం ఇదే తొలిసారి.

## జగిత్యాల హరిహరాలయంలో శ్రావణమాసం వేడుకలు

**జగిత్యాల జూలై 29 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణం లోని బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో శ్రావణమాస ఉత్సవ వేడుకలు శుక్రవారం ప్రారంభమైనాయి.



తొలుత గణపతికి పంచామృత అభిషేకము, హనుమంతునికి మన్యుసూక్తమ్ తో అభిషేకం నిర్వహించారు. పరమశివునికి వివిధ ఫల రసాలు, పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. వైదిక క్రతువులు సభాపతి తిగుళ్ల సూర్యనారాయణ శర్మ, సభాపతి తిగుళ్ల విషుశర్మ, సిరిసిల్ల కపిల్ శర్మ, తదితరులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహదాశీర్వచనము చేశారు. శివనామస్మరణతో ఆలయమంతా మార్మోగింది. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల రఘుపతి శర్మ, శ్రీధర గణపతి శర్మ, మోతె రాజగోపాల్ రావు, సత్యనారాయణ కళ్యాణ్, సంతోష్, శ్రీనివాసాచారి,సిరిసిల్ల రాజేంద్ర శర్మ భక్తులు పాల్గొన్నారు.అదే విధంగా రాజేషుని గుట్ట, మడలేశ్వర ఆలయం లో మార్కండేయ ఆలయముల్లో, పొలాస పౌలస్తేశ్వర స్వామి ఆలయములో, సహస్ర లింగాల ఆలయములో, దుబ్బరాజన్న ఆలయములో, ధర్మశాలలో అభిషేకాలు ఘనంగా నిర్వహించారు.

## ఆర్థికంగా లేని వారికి దళితబంధు ఇవ్వాలి

**చిగురుమామిడి జూలై 29 ( ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం అర్హులైన పేద దళితులందరికి ఇవ్వాలి.. గతంలో ఇచ్చిన



హామీలు ఏ ఒక్కటీ ఇవ్వలేదు మూడేకరాల భూమి డబుల్ బెడురూమ్ ఇళ్లు ఎక్కడ? మూడేకరాల సాగు భూమి తుంగలో తొక్కారు. డబుల్ ఊసే లేదు.. ఇప్పుడు మండలం మొత్తంగా దళిత బంధు అనేది ఒక టిఆర్ఎస్ పార్టీ వాళ్లకి వస్తుందన్న ప్రచారం జరుగుతుంది. ఆర్థికంగా ఉన్నవారికి లక్షలు బిల్డింగులు ఉన్నవాళ్లకు దళిత బంధు ఇవ్వడం మేము వ్యతిరేకిస్తున్నాము. ఇల్లు లేని నిరుపేద దళిత కుటుంబాలకు ఆర్థికంగా లేక ఉన్న కుటుంబాలకు దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము ఇది అమలు చేయని యెడల కాంగ్రెస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ధర్నాలు చేపడుతామని తెలియజేస్తున్నాము. ఇప్పుడు రాజకీయ ప్రమేయం లేకుండా దళిత కుటుంబాలకు దళిత బంధు ఇవ్వాలి. దళితులకు స్వంత స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలి, లేని యెడల రానున్న రోజుల్లో దళితులు తెరాస ప్రభుత్వంకు తగిన బుద్ధి చెపుతారని యూవజన కాంగ్రెస్ మండల ఇంచార్జి మిట్టపల్లి ఆదర్శ్ హెచ్చరించారు.

## కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన 'దాస్యం'

**హన్మకొండ జులై 29 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వచీఫ్ దాస్యం వినయభాస్కర్,



శుక్రవారం 8వ డివిజన్ కార్పొరేటర్ బైరి లక్ష్మి కుమారి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 1,16,000 చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రావణ కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇప్ప రాకేష్, సందీప్, అకిల్, మధు, ఎల్లస్వామి, అనిల్, కూచన సునీల్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## హన్మకొండ విద్యార్థిని 'వినూత్న' కి అరుదైన అవకాశం

**హన్మకొండ జూలై 29 (ప్రజామంటలు):** ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మక



విశ్వవిద్యాలయాల్లో ఒకటైన జాన్స్ హాప్కిన్స్ విశ్వవిద్యాలయానికి హన్మకొండ కు చెందిన కైత వినూత్న సైకియాట్రిక్ విభాగానికి చెందిన పరిశోధనకు ఎంపికయ్యింది. 2 నెలల పాటు అక్కడ పరిశోధన కోసం అధికారులు అంగీకరించడంతో ఆమె అమెరికాకు వెళ్ళారు. 25 మంది నోబెల్ బహుమతి గ్రహీతలు, శాస్త్రవేత్తలు ఉన్న ఈ యూనివర్సిటీలో అవకాశం లభించడంతో ఆమె తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



కరీంనగర్ పట్టణం 40వ డివిజన్లో డ్రై డే, ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొని పలు గృహాలను సందర్శించి మూడు రోజులు, వారం రోజులు నిల్వ ఉన్న నీటిలో దోమలు ఉంటాయని గృహంలో వారికి అవగాహన కల్పించి ఆ నీటిని పడపోయించిన మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, జిల్లా కలెక్టర్ ఆర్వి కర్నన్, అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, డివిజన్ కార్పొరేటర్ కోటగిరి భూమా గౌడ్.

# నిరంతర విధ్యుత్ తెలంగాణ ప్రభుత్వ విజయం

### జెడ్పి చైర్ పర్సన్ కనుముల్ల విజయ

**హుజూరాబాద్ జూలై 29 (ప్రజామంటలు):** తెలంగాణ విద్యుత్ కరువు నుండి మిగులు విధ్యుత్ స్థాయికి ఎదిగిందని, ఇది తెలంగాణ ప్రభుత్వ, ప్రజల విజయమని జెడ్పి చైర్ పర్సన్ శ్రీమతి కనుముల్ల విజయ అన్నారు. శుక్ర వారం రోజు కమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ సింగాపురం లో జరిగిన బిజిలి మహోత్సవం, ఆజాదీ అమృత్ మహోత్సవం భాగంగా నిర్వహించే ఉజ్వల భారత దేశము ఉజ్వల భవిష్యత్ పవర్ ఎట్ 2047 అను కార్యక్రమం లో ముఖ్యఅతిదిగా జెడ్పి చైర్ పర్సన్ విజయ హాజరై మాట్లాడుతూ.... గతంలో విద్యుత్ కు సంబంధించి ఎన్నో సమస్యలు ఉండేవి, విద్యుత్ నాణ్యత లేకపోవడం, గాలి వచ్చినప్పుడు విద్యుత్ వైర్లు సమస్యలు సృష్టించేవి అని వాటిని సరి చేయుటకు ఎంతో సమయం తీసుకునే వారని ఇప్పుడు విద్యుత్తు ఎంతో నాణ్యమైనది నిరాటంకముగా వస్తున్నదని విద్యుత్ సిబ్బందిని అభినందించారు. సాంప్రదాయ ఉత్సవాల ఉత్సవాలు మాదిరిగా మనము విద్యుత్ ఉత్సవమును కూడా నిర్వహించుకోవాలని, విద్యుత్ గురించి తెలుసుకోవాలని, విద్యుత్తు ఉపయోగంలో రక్షణ (సేఫ్టీ) జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్తును ఆదా చేయడం అంటే విద్యుత్తును ఉత్పత్తి చేయడమేనని ఎన్టిపిసి రామగుండం మేంట్యానెన్స్ జనరల్ మేనేజర్ శ్రీ అలోక్ చంద్ర ఠాకూర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారము మనం ఉత్పత్తి చేస్తున్న విద్యుత్ వాతావరణ కాలుష్యం లేకుండా ఉత్పత్తి చేయాలని , వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ కార్బన్ మోనాక్సైడ్ శాతాలను తగ్గించి గ్రీన్ ఎలక్ట్రిసిటీ ని ఉత్పత్తి చేయాలని అన్నారు. వాతావరణ కాలుష్యం మానవులకు ఇతర జీవరాశులకు ఎంతో ప్రమాదకరమని వాటిని తగ్గించాలని అన్నారు. విద్యార్థులు ఎన్ టి పి సి లో విద్యుత్తు ఎలా ఉత్పత్తి అవుతుందో తెలుసుకోవచ్చునని అన్నారు. ఆజాదీ అమృత్ మహోత్సవం భాగంగా నిర్వహించే ఉజ్వల భారత దేశము ఉజ్వల భవిష్యత్ పవర్ ఎట్ 2047 అను కార్యక్రమంలో విశిష్ట ఆతిది గా ఏసి ఠాకూర్ ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్తు సరఫరా చేయుటకు అవసరమైన చేయుటకు ఎత్తైన కొండ ప్రాంతం లలో వాయుసేన యొక్క సేవలను వినియోగించుకుని ఇన్సులేషన్ చేసిందని అన్నారు. ఎన్నో సంక్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొని ప్రజలందరికీ విద్యుత్ అందజేస్తుందని అన్నారు. భారత దేశము స్వతంత్రం వచ్చినప్పటి నుండి గ్రామీణ ప్రజలకు విద్యుత్తును అంద చేయుటకు విశేషముగా కృషి 100% విద్యుదీకరణ సాధించినది , తెలంగాణ ప్రభుత్వము అంతరాయం లేకుండా నిరంతర నాణ్యమైన విద్యుత్తు అంద చేయడంలో విజయం సాధించిందని అన్నారు. వాతావరణ కాలుష్యం తగ్గించుటకు, బొగ్గు ను ఉపయోగించుట తగ్గించుటకు ఉపయోగించడం తగ్గించుటకు, ప్రజలు సాంప్రదాయేతర ఇంధన వనరులు అయినా సోలార్ విద్యుత్, పవన విద్యుత్ , మొదలగు వాటిని ఉపయోగించాలని ఠాకూర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వము రైతులకు నిరంతరముగా నాణ్యమైన విద్యుత్తు అందిస్తుందని కరీంనగర్ సూపరింటెండెంట్ ఇంజినీర్ గంగాధర్ అన్నారు. గతంలో ప్రతిరోజు దాదాపు నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేది కాదని ఇప్పుడు నిరంతరముగా విద్యుత్తు అందజేస్తున్నామని, ప్రకృతి



వైపరీత్యాలు వచ్చినప్పుడు విద్యుత్ సిబ్బంది నిరాటంకంగా పని చేస్తున్నారని అన్నారు. నిరంతర విధ్యుత్ వలన రైతులు ఎటువంటి సమస్యలు లేకుండా వ్యాసాయము. చేస్తున్నారని అన్నారు. పరిశ్రమ ల అభివృద్ధి లో విధ్యుత్ ది కీలక పాత్ర అని అన్నారు. కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే శంకర్ మాట్లాడుతూ.... కిట్స్ కళాశాల సౌరశక్తి ఉత్పత్తి చేసి తమ అవసరాలకు వాడుకుని మిగిలిన విద్యుత్ ను విద్యుత్ శాఖకు అందిస్తున్నామని, సౌర శక్తి వలన ఎన్నో ఉపయోగాలుంటాయని అన్నారు. సౌర శక్తి వలన కాలుష్యము ఉండదని అన్నారు. ఇంజినీరింగ్ విధ్యర్థులు తమ ఇంటి లో సౌర శక్తి తో పని చేసే ఒక చిన్న సాధనము ను అయినా ఉపయోగించి ఇతరులకు సౌర శక్తి లాభాలను వివరించాలని అన్నారు. ఈ సదర్భంగా విద్యార్థులకు ప్రజలకు విద్యుత్ పట్ల అవగాహన కలిగించుటకు వివిధ సంక్షిప్త చలన చిత్రం లను ప్రదర్శించారు , వాటిలో యూనివర్సల్ హౌశోల్డ్ ఎలెక్ట్రిఫికేషన్, రూరల్ విలేజ్ ఎలెక్ట్రిఫికేషన్, ఎలక్ట్రిషన్ విద్యుత్ పథకాల లబ్ధిదారుల అభిప్రాయాలు, విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్టం ,వన్ నేషన్ వన్ గ్రిడ్, రేనువబ్లే ఎనర్జీ, కన్స్యూమర్ రైట్స్, వినియోగ దారుల హక్కులు, అను లఘుచిత్రంలో విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమమునకు అతిథిగా ఎన్టిపిసి రామగుండం జనరల్ మేనేజర్ అలోక్ చంద్ర ఠాకూర్, కరీంనగర్ ఎస్ఈ సిహెచ్. గంగాధర్ , జడ్పీ చైర్ పర్సన్ కనుముల్ల విజయ, ప్రిన్సిపాల్ శంకర్, డెప్యూటీ జనరల్ మెనెజర్ లు ప్రేమ్ రెడ్డి, సోమ్ల భూక్యా, విద్యుత్ విభాగమునకు చెందిన వివిధ ఇంజనీర్లు, ఉద్యోగులు సిబ్బంది, కిట్స్ కళాశాల విధ్యర్థులు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకన్న భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**చిగురుమామిడి జూలై 28 (ప్రజామంటలు):** శ్రావణమాసం సందర్భంగా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సామాజిక ఉద్యమకారుడు %ఆ% బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి దాసరి ప్రవీణ్ కుమార్ నేత దేవస్థాన కార్యనిర్వహణాధికారిని కోరారు. శ్రావణమాసం ప్రారంభం అయిన నేపథ్యంలో భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని, ఈ సందర్భంగా వారికి ఇబ్బంది కలుగకుండా తాగునీటి సౌకర్యం, వసతి సౌకర్యం, పారిశు ద్య నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సేవాభావంతో విధులు నిర్వర్తించాలని ఆయన అన్నారు. శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా వివిధ జిల్లాల నుంచి ఈ పుణ్యక్షేత్రం దర్శనానికి భక్తులు తరలివస్తారని, మరియు ఈ మాసంలో పెళ్ళిళ్ళు కూడా అధికంగా ఉండడంతో భక్తుల రాకతో ఆహారం, నీళ్ళు కలుషితమై వచ్చే వ్యాధులను నివారించేందుకు చ ్ ం ్ య ల ు చేపట్టాలన్నారు. సరఫరా చేసే తా గ ్ ు నీ టి షాంపిల్స్ ను సేకరించి పరీక్షలు నిర్వహించాలని, క్లోరినేషన్ చేసిన స్వచ్ఛమైన నీటిని మాత్రమే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని నెల రోజుల పాటు



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని దాసరి ప్రవీణ్ కుమార్ నేత సూచించారు.

# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు ప్రతిష్టమైన ఏర్పాట్లు

**జనగామ జూలై 29 (ప్రజామంటలు):** ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బైరి శ్రీనివాస్ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయం లోని తమ కార్యాలయ సమావేశ మందిరంలో ఆగస్టు 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఏర్పాట్లపై జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి బైరి శ్రీనివాస్ పాతికేయలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ అధికారి మాట్లాడుతూ ఆగస్టు ఒకటవ తేదీ నుండి ఇంటర్ మొదటి సంవత్సరం వారికి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే పరీక్షలకు ఒక గంట ముందుగా అనగా ఉదయం ఎనిమిది గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. అలాగే మధ్యాహ్నం 2. 30 గంటల నుండి 5:30 గంటల వరకు నిర్వహించే రెండవ సంవత్సర పరీక్షల విద్యార్థులు కూడా మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు సమన్వయంతో పని చేస్తూ పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. జిల్లాలో మొదటి సంవత్సరానికి గాను 2000 విద్యార్థులతో పాటు ఒకేషనల్ విద్యార్థులు 606 మందితో మొత్తంగా 2606 మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు సన్నద్ధమవుతున్నారని తెలియజేశారు. రెండవ సంవత్సరంలో 968 మంది విద్యార్థులు తోపాటు ఒకేషనల్ 363 మంది విద్యార్థులుతో కలిపి 1331 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలియజేశారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకునేందుకు ఆర్టీసీ అధికారులు సమయానుకూలంగా బస్సులు నడపాలని, పరీక్షా కేంద్రానికి అరగంట ముందుగానే హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇంటర్ ప్రథమ ద్వితీయ పరీక్షల ను రాసేందుకు 3937 మంది హాజరవుతున్న దృశ్య 12 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. జిల్లా కేంద్రంలో ఐదు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జూనియర్ బాలికల కళాశాల జనగామ, జూనియర్ బాలికల కళాశాల( కో ఎడ్యుకేషన్) జనగామ, సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల జనగామ, శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల జనగామ, ఏబీవీ జూనియర్ కళాశాల జనగామ లతో పాటుగా మిగతా 7 కేంద్రాలను జూనియర్ బాలికల కళాశాల నరిమెట్ట, జూనియర్ బాలికల కళాశాల స్టేషన్ గన్ పూర్, సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల స్టేషన్ ఘన్పూర్, జూనియర్ బాలికల కళాశాల జాఫర్ గడ్ ,సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల పాలకుర్తి , జూనియర్ బాలికల కళాశాల కొడకండ్ల, జూనియర్ బాలికల కళాశాల దేవరుప్పల లలో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ పరీక్షల నిర్వహణ గాను 12 మంది చీఫ్ సూపరింటెండెంట్లు 12 మంది శాఖ అధికారులు ఇద్దరూ సహాయ చీఫ్ సూపర్డెంట్ మరో ఇద్దరి కస్టోడియన్స్ ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ ఒక సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని వాటి పర్యవేక్షణలో పరీక్షల నిర్వహణ జరుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షణ చేస్తారని అదేవిధంగా పారిశుధ్యం ఏర్పాట్లను మున్సిపాలిటీలలో మున్సిపల్ అధికారులు గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ సిబ్బంది చేపడుతున్నట్లు తెలియజేశారు అదేవిధంగా త్రాగునీరు ఏర్పాటు చేయడం జరుగుతుందని కరోనా దృశ్య వైద్య శిబిరాల ఏర్పాటు చేస్తామని మాస్కులు శానిటైజర్లు వినియోగించాలని విద్యార్థులు కరోనా నిబంధనలు పాటించాలన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేసిందని 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల పరిసరాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు పరీక్షల నిర్వహణ అనంతరం పత్రాలను పోలీస్ శాఖ భద్ర పరుస్తుందన్నారు పోస్టల్ శాఖ వారి నుండి పోలీస్ శాఖ పర్యవేక్షణలో ప్రశ్నాపత్రాలను పరీక్షా కేంద్రాలకు చేరవేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిక్ష కమిటీ సభ్యులు శ్రీధర్ల ధర్మేంద్ర, వి. లలిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుకొస్తున్నాయి....

### వాన నీటిలో చిన్నారుల కాగితపు పడవ ఆటలు

**సికింద్రాబాద్ జులై 29 (ప్రజామంటలు):** సిటీలో శుక్రవారం వర్షం దండి



కొట్టింది. దాంతో ప్రధాన రహదారులతో పాటు బస్తీల్లోని రోడ్లన్నీ వాన నీటితో నిండిపోయాయి. పద్మారావునగర్ లోని గాంధీ ఆసుపత్రి వెనక గేట్ రహదారిపై మోకాల్లోతు వర్షంనీరు చేరింది. అక్కడే ఉన్న ఓ అపార్ట్ మెంట్ కు చెందిన చిన్నారులు వర్షంలో బయటకొచ్చి కాగితపు పడవలతో ఆడుకున్నారు. కాగితాలతో తయారు చేసిన పడవలను వాన నీటి ప్రవాహంలో వదిలి పెడ్తూ, కేరింతలతో చల్లని వాతావరణాన్ని ఎంజాయ్ చేశారు. ఈ దృశ్యాన్ని చూసిన ఎవరికైనా తాము చిన్నప్పుడు ఇలాగే ఆటలు ఆడుకున్న మరుపురాని మధురమైన బాల్యం జ్ఞాపకం వస్తుంది మరి.....

## ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరికి గాయాలు



**భీమదేవరపల్లి జూలై 29 (ప్రజామంటలు):** ద్విచక్రవాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని గాంధీనగర్ – కొప్పురు మధ్య రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. సైకిల్ పై వస్తున్న గడిపే లింగయ్య ను మీర్జాపూర్ కు చెందిన ఉడుత రాజు అనే ద్విచక్ర వాహన దారుడు ఢీ కొట్టాడు. దీనితో లింగయ్య రెండు కాళ్ళు విరిగి పోయాయి. రాజుకు తలకు గాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తము ఎంజీఎం కు తరలించినట్లు వంగర పోలీసులు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

### పార్టీలోకి వచ్చిన సందర్భంగా సన్మానం

**భీమదేవరపల్లి జూలై 29 (ప్రజామంటలు):** మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి



కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన సందర్భంగా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్, ఉపాధ్యక్షులు ఒద్దుల సంపత్, ముస్తాఫాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు నేతుల మోహన్, యస్.సి. సెల్ అధ్యక్షులు తాళ్ళపెల్లి కిరణ్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి, కాంగ్రెస్ పార్టీలో చేరినందున వారికి శుభాకాంక్షలు తెలియపరిచి వారిని శాలువతో సత్కరించారు.



మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్మృతి ఇరాని దిష్టి బొమ్మను జగిత్యాల తహసిల్ చౌరస్తా వద్ద జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి నేతృత్వంలో దగ్ధం చేశారు.

## 30 లోగా కరెంట్ బిల్లు చెల్లించి సహకరించండి


### 30 రోజుల సగటు తోనే విద్యుత్ చార్జీల లెక్కింపు ఎన్పిడీసీఎల్ ఎస్.ఈ. వేణుమాధవ్

**జగిత్యాల జులై 29 (ప్రజామంటలు):** జులై రెండవ వారంలో విద్యుత్ బిల్లుల



నమోదు ప్రక్రియ వర్షాలతో మూడు రోజుల ఆలస్యమైందని అపోహలకు పోరాదని కేవలం 30 రోజుల సగటు విద్యుత్ వినియోగాన్ని నమోదు చేస్తారని ఎన్పిడీసీఎల్ ఎస్.ఈ. వేణుమాధవ్ పేర్కొన్నారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో విద్యుత్ చార్జీల నమోదులో ఆలస్యమైతే అధిక బిల్లు వస్తుందన్న అపోహలను విడిచి పెట్టాలన్నారు. కేవలం విద్యుత్ వినియోగదారులు వాడుకున్న 30 రోజుల విద్యుత్ రీడింగ్ ను మాత్రమే లెక్కిం చుకొని బిల్లు వేయడం జరుగుతుం దన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ నెల 30 లోగా విద్యుత్ బిల్లులను చెల్లించి సహకరించాలని ఎస్.ఈ. వేణుమాధవ్ కోరారు. తమ బిల్లులపై సందేహాలు, స్పష్టత కోసం ఏ.ఈ. లను (ఆపరేషన్స్), ఈ.ఆర్.ఓ. కార్యాలయాల్లో సంప్రదించాలని ఎన్పిడీసీఎల్ ఎస్.ఈ. వేణుమాధవ్ కోరారు.

## నవదుర్గ సేవా సమితి వారిచే "లలిత సహస్ర నామ సామూహిక పారాయణం"




**జగిత్యాల జూలై 29 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో 19వ లలితా సహస్ర నామ సామూహిక పారాయణం 30వ తేదీ శనివారం ప్రారంభమై ఆగస్టు 03 బుధవారం వరకు కొనసాగనునట్లు నవదుర్గ సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10:00 గం. ల నుండి 11.30 వరకు సాయంత్రం 6.30 ల నుండి 7.30 వరకు అమ్మవారి పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం చివరి రోజు అన్నదాన కార్యక్రమంతో ముగుస్తుందని పేర్కొన్నారు.

## జూలై 31న మండల కేంద్రాలలో రాస్తారోకో, నిరసనలు

### ఆగస్టు 1న మండల తహశీల్దార్ ఆఫీసు ఎదుట ధర్నాలు

**జనగామ జూలై 29 (ప్రజామంటలు):** దేశంలో అధికారంలో ఉన్న కేంద్ర బిజెపి



ప్రభుత్వం దేశ రైతాంగానికి చేసిన ద్రోహానికి నిరసనగా జులై 31న మండల కేంద్రాల్లో రాస్తారోకో, నిరసనలు ఆగస్టు 1న మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహించినట్లు తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్య చందు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మాతా శిశు ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యం

**జగిత్యాల జులై 29 (ప్రజామంటలు):** జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యం వహించారని రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి



చెందిన దిలీప్ అనే యువకుడు రైతుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన జయ అనే మహిళ పురిటి నొప్పులతో బాధపడుతుంటే జగిత్యాల మాత శిశు ఆసుపత్రికి శుక్రవారం మధ్యాహ్నం 12:00 గంటలకు తీసుకొని రాగా సాయంత్రం 5:00 వరకు తన భార్యను పట్టించుకున్న దాఖలా లేకపోవడంతో సదరు గర్భిణీ భర్త దిలీప్ జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేయగా స్పందించకపోవడంతో డాక్టర్ జైపాల్ రెడ్డికి ఫోన్ చేసి విషయాన్ని వివరించారు. అప్పటికే పురిటి నొప్పుల బాధ ఎక్కువ కాగా వైద్యులు వచ్చి చూడకపోవడంతో వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స ఖర్చులు ఎవరు భరిస్తారని దిలీప్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుతుందని ఆశతో వచ్చినప్పటికీ వైద్యుల నిర్లక్ష్యంతో జగిత్యాల పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.... జయ ను కొంతసేపు అబ్జర్వేషన్లో ఉంచాలని తెలిపినప్పటికీ దిలీప్ తన భార్యను ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లాడని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థి దశ నుండే సామాజిక బాధ్యత అలవర్చుకోవాలి

### కమ్యూనిటీ ప్రోగ్రాంలో సీ.ఐ. శ్రీనివాస్

**భీమదేవరపల్లి జూలై 29 (పజామంటలు):** వరంగల్ పోలీస్ కమీషనర్ డా. తరుణ్ జోషి ఆదేశాల మేరకు వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న డా. పీవీ





రంగారావు గురుకుల కళాశాలలో నందు నిర్వహించిన కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం సందర్భంగా సీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులలో సైబర్ క్రైమ్, 1930 నెంబర్ ఆవశ్యకత, డయల్ 100, గుట్కా, గాంబ్లింగ్, గంజాయి, గుడుంబా, రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యలు, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు, మహిళల యొక్క రక్షణ, షీ టీమ్స్, లోన్ అప్స్, లింగ సమానత్వం పలు విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు నేర్చుకున్న ప్రతి విషయం ఇంటి దగ్గర, బంధువులు స్నేహితులకు అందరికి తెలిపి ప్రజలందరికి సామాజిక భాద్యతల పట్ల అవగాహనా కల్పించాలన్నారు. అవగాహన వల్ల విద్యార్థులు చైతన్యవంతులు అవుతారని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగర ఎస్సై మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్

**జగిత్యాల జూలై 29 (పజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్ స్టాండ్ సమీపంలో గల బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే ఎన్నికలకు సంబందించిన విధి విధానాలు, నియమాలు, నిర్వహణ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. పాఠశాలలో పలువురు విద్యార్థులు అభ్యర్థులుగా బరిలో నిలిచి ప్రచారం కొనసాగించారు. ఉపాధ్యాయులు ఎన్నికల సిబ్బందిగా వ్యవహరించి అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థినులు ఉత్సాహంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ అనంతరం ఓట్లను లెక్కించి గెలుపొందిన వారిని పాఠశాల నిర్వహణ బాధ్యతలు అప్పగించి ప్రమాణం చేపించారు. మాక్ పోలింగ్ లో గెలుపొందిన వారిని ప్రధానోపాధ్యాయురాలు చంద్ర కళ అభినందించారు.




## జనగణనలో బీసీల లెక్క తేల్చకుంటే సమరమే

**జనగామ జూలై 29 (ప్రజామంటలు):** త్వరలో కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణనలో బీసీ జనగణన చేపట్టి జనాభాలో ఎవరి శాతం ఎంతో లెక్క తేల్చాలని,లేకుంటే సమరమేనని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయబండి పాండురంగ చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీ హక్కుల సాధన సమితి జనగామ జిల్లా మొదటి మహాసభ జిల్లా కేంద్రంలో పూసల భవనం, నల్ల నరసింహాలు హాల్‌లో సంఘ అధ్యక్షుడు మంగళపల్లి జనార్ధన్ అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్య అతిథిగా పాండు రంగాచారి హాజరై ప్రసంగిస్తూ... ఈ దేశంలో ఉన్న మూగజీవాలైన గొర్రెలకు, బర్రెలకు లెక్క ఉంది కానీ



జనాభాలో 56 శాతం ఉన్న బీసీల లెక్కలు లేకపోవడం దారుణమని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇప్పుడు బిసి కులాల జన గణన చేపట్టాలని, లేకపోతే మరో పదేళ్ల పాటు బీసీ జనగణనకు అవకాశం లేకుండా పోతుందని, ఏకాభిప్రాయ సేకరణ వంకతో బీసీ జనగణన వాయిదా వేసేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుటిల యత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల క్రితం ఈ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే జరిపించి, ఇంత వరకు దాని విధివిధానాలు తేల్చక పోవడం దుర్మార్గమన్నారు. గత నాలుగైదు సంవత్సరాల క్రితం ఈ రాష్ట్రంలో బీసీ రుణాల కింద 5 లక్షల 75 వేల మంది దరఖాస్తు చేసుకుంటే, ఇంతవరకు ఇవ్వకపోవడం దారుణమన్నారు ప్రభుత్వం కళ్లు తెరచి రుణాలు వెంటనే మంజూరు చేయాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సగ భాగమైన బీసీలకు బడ్జెట్లో నిధులు అరకొరగా కేటాయించి, అవి కూడా ఖర్చు పెట్టని, ప్రభుత్వాలు ఉన్నా ఒకటే, ఊడిన ఒకటే , అని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి జరగాలంటే,దేశంలోని సంపదంతా వికేంద్రీకరణ జరగాలని కోరారు.క్షేత్రస్థాయిలో జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేసి ఆగస్టు నెలలో జరిగే రాష్ట్ర మహాసభలకు ఈ జిల్లా నుండి పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. బీసీల్లో చైతన్యం తెచ్చేందుకు అన్ని జిల్లాల్లో బీసీ కులాల జనగణన కొరకు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని, బీసీ విద్యార్థులు ఎదుర్కొంటున్న, ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ ల కోసం, బీసీ విద్యార్థులను ఐక్యం చేసి పోరుబాట పట్టాలని ఆయన కోరారు.

**బీసీ బంధు ఏర్పాటు చేయాలి:**

సిపిఐ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో హక్కుల కోసం ఉద్యమించాలని, దీనికోసం నిర్మాణం పటిష్టంగా ఏర్పాటు చేసుకోవాలని,ఒక బీసీ వ్యక్తి ప్రధానిగా ఉన్నప్పటికీ బీసీలకు ప్రత్యేకంగా ఒరిగింది ఏమీ లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి సి. హెచ్. రాజారెడ్డి విచారం వ్యక్తం చేశారు.జిల్లాలో బీసీ హక్కుల సాధన సమితి నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బీసీల న్యాయమైన కోరికలు ప్రభుత్వం ఆమోదించాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ మంగళపల్లి జనార్ధన్ కార్యదర్శి రిపోర్టు ప్రవేశపెట్టి జిల్లాలో బీసీల సమస్యల కోసం బలమైన ఉద్యమాలు చేస్తామని తెలిపారు. వృత్తిదారులకు ఏ ఒక్కరికి ఈ జిల్లాలో రుణాలు ఇచ్చిన పాపాన పోలేదని వెంటనే వారికి రుణాలు ఇవ్వాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో అనంతరం నూతన కమిటీని 21మందితో ఎన్నుకున్నారు. అధ్యక్షులు మంగళపల్లి జనార్ధన్, ప్రధాన కార్యదర్శి దర్శనం వెంకటేశం, ఉపాధ్యక్షులు మంద బిక్షం ,మోటో శ్రీశైలం, బాణాల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు సముద్రాల రాజు,బత్తుల శేఖర్, కందాల యాద లక్ష్మి, కోశాధికారి బోనగిరి కుమార్ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో వృత్తి సంఘాల నాయకులు ఆది శాయన్న,సొప్పరి సోమయ్య, చింతకింది అరుణ,కావటి యాదగిరి, రావుల సదానందం, బంటు పాండు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ మాసారంభ వేడుకలు

రామ కిష్టయ్య సంగన భట్ల

**ధర్మపురి జూలై 29 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలో నెల రోజుల పాటు జరిగే శ్రావణ మాసోత్సవాల సందర్భంగా, సాంప్రదాయ పూజాదికాల నిర్వహణలో భాగంగా తొలి దినం, తొలి శుక్ర వారం దేవస్థానంలో ప్రధానాలయాలైన శ్రీ లక్ష్మీ నరసింహ ఉగ్ర, యోగ, శ్రీవేంకటేశ్వర ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షీరాభిషేకాలు నిర్వహించారు. దేవస్థానం ఇఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ మార్గ దర్శకత్వంలో, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సభ్యుల పర్యవేక్షణలో ఉప ప్రధాన అర్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, రమణాచార్య, మోహనాచార్య, కిరణ్, నరసింహ మూర్తి, తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక సాంప్రదాయక కార్యక్రమాలను నిర్వహించారు. ల క్ష్మీ హెూమాలను, లక్ష్మీ సూక్త హవనాలను గావించారు. దేవస్థానం పక్షాన మహా క్షీరాభిషేకం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రధానంగా నదితీరాన గల శ్రీసంతోషిమాత ఆలయంలో మధ్వాచారి కుటుంబీకుల ఆధ్వర్యంలో సంతోషిమాత పూజాదులు నిర్వహించారు. మహాలక్ష్మి మందిరంలో కొరిడె వంశ జుల ఆద్వర్యంలో, బొజ్జా కిష్టయ్య, అన్నపూర్ణ ప్రత్యేక అమ్మవారల పూజాదులు గావించారు. గాయత్రి దుర్గ శివాలయంలో సీతారామ శర్మ, సూర్య కళ దంపతులు ప్రత్యేక శుక్రవార పూజలు జరిపించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తులు, యాత్రికులు గోదావరి స్నానాలకై తరలి వచ్చారు. ఇటీవలి కాలంలో కరోనా నివారణ చర్యలలో భాగంగా భక్తుల రద్దీ తగ్గిన క్రమంలో, శ్రావణ శుక్రవారం పర్వదినంనాడు, వంశపారం ఆచార క్రమంలో దూర ప్రాంతాలనుండి అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్త, యాత్రిక జనం గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించారు. గోదావరి



మాతను అర్చించారు. మహిళలు ముత్తయిదువులకు వాయినాలను సమర్పించుకున్నారు. నది వద్దే వంటలు చేసుకుని మాతకు నైవేద్యం సమర్పించి భుజించారు.

## ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర నాలుగో మహాసభ లోగో ఆవిష్కరణ

**కరీంనగర్, జూలై 29( ప్రజామంటలు):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నాలుగో రాష్ట్ర మహాసభ ల లోగో మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్. వి నరేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఎఫ్ ఐ 4వ రాష్ట్ర మహాసభలలో విద్యారంగం సమస్యల పైనా నిర్దిష్టంగా చర్చించి ప్రభుత్వలకు విద్యా రంగ నివేదిక అందించాలని అన్నారు. దేశంలో రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితుల పై సమగ్ర మైన చర్చ జరగాలని అదేవిధంగా యూనివ్సిటీలు, ప్రొఫెషనల్ విద్యా అందరికీ అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఏర్పడిన అప్పటి నుండి విద్యారంగ సమస్యల పైన రాజీలేని పోరాటాలు చేస్తుంది అన్నారు. కరోనా తరువాత విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయింది అని అన్నారు. ఉద్యమాల పురిటి గడ్డ అయినా కరీంనగర్ జిల్లాలో ఎస్ఎఫ్ఐ 4వ రాష్ట్ర మహాసభలు జరగడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ విద్య బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. ప్రస్తుత కరీంనగర్ జిల్లా ప్రత్యేకతకు అనుగుణంగా ఈ లోగో ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేశంలోనీ అన్ని విశ్వవిద్యాలయంలో జనరల్ ఎలక్షన్స్ లో ఎస్ఎఫ్ఐ గెలుస్తుంది. దేశం లోనే మొదటి స్థాయిలో ఎస్ఎఫ్ఐ వుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు



ఆర్.ఎల్. మూర్తి, టి. నాగరాజు, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపెల్లి పూజ, కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గజ్జల శ్రీకాంత్, శనిగరపు రజినీకాంత్, జిల్లా కమిటీ నాయకులు రత్నం సురేష్, ప్రవీణ్, సవిత పాల్గొన్నారు.

## బుర్ర గౌరమ్మ ప్రథమ వర్ధంతి

**జనగామ జూలై 29 (ప్రజామంటలు):** ఐఏఎస్ బుర్ర వెంకటేశం తల్లి బుర్ర గౌరమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని జనగామ జిల్లా ఓబుల్ కేశవాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు "అమ్మ" అనే శీర్షికపై వ్యాసరచన, వక్తృత్వం, పాటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, బహుమతులు, "అమ్మ జ్ఞాపకం" అనే జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి వీరాంజనీ అధ్యక్షత వహించగా, 9వ తరగతి చదువుతున్న రిమ్షా అనే విద్యార్థిని అమ్మ పై రాసిన వ్యాసం ప్రథమ స్థానంలో నిలిచింది. తను రాసిన వ్యాసాన్ని చదివి వినిపించినప్పుడు సభికులందరిని కంటి పెట్టారు. ముఖ్య అతిథి బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ రవీందర్ మాట్లాడుతూ వెంకటేశం పేదరికాన్ని ఎదిరించి, ఐఏఎస్ అధికారిగా ఎదగడం ఎంతో ముదావహమని, వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు మంచి ఉన్నత స్థానాలలో నిలవాలన్నారు. సభలో పాల్గొన్న టియూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర రమేష్ మాట్లాడుతూ.... అమ్మ అనే పిలుపు ఒక మహత్తరమైన, మహిమాన్వితమైన, నిరుపమానమైన, అపురూపమైన, అద్భుతమైన పిలుపని, ఈ సకల చరాచర సృష్టిలో అమ్మ ప్రేమ అఖిలమైనదని అన్నారు. ప్రతి సంవత్సరం ఎస్ఎస్సిలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి 5వేల రూపాయల నగదు పారితోషకాన్ని బుర్ర వెంకటేశం అందజేస్తున్నారని రమేష్ తెలిపారు. యంఈఓ భగవాన్ మాట్లాడుతూ బుర్ర వెంకటేశంని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఐఏఎస్ ,ఐపీఎస్ లుగా రాణించాలని కోరారు. గౌరమ్మ కుమారుడు ఆంజనేయులు మాట్లాడుతూ అమ్మ జ్ఞాపకాలను వేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినిలను , అంగన్వాడీ టీచర్లను శాలువాలతో



సన్మానించి "అమ్మ అవార్డు" జ్ఞాపికలను అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేర్యాల రేణుక బాలరాజ్, బుర్ర నాగరాజు, కరోబార్ రమేష్, లోకేష్ అంగన్వాడి సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం

**మెట్ పల్లి జూలై 29 (ప్రజామంటలు):** మెట్ పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగ్గాసాగర్ గ్రామ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కు వినతి పత్రం అందించారు.



జగ్గాసాగర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు అనుగుణంగా అనుబంధ గ్రామాలు ఉన్నందున మండల కేంద్రంగా జగ్గాసాగర్ గ్రామాన్ని ప్రకటించాలని ప్రభుత్వానికి ఎమ్మెల్యే కు విన్నవించామని తమ విన్నపాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలియజేయాలని ఎమ్మెల్యే ని కోరారు. జగ్గాసాగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తున్నారని సమాచారం మేరకు ఇదివరకే స్కూల్లో ఉపాధ్యాయులు కొరత ఉన్నందున బదిలీపై పంపించవద్దని ఎమ్మెల్యే ను కలవడం జరిగింది. వెంటనే పై విద్య అధికారికి ఫోన్ చేసి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామ అభివృద్ధి కమిటీ జగ్గాసాగర్ వారు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం సుగుణ, రాజేష్, ఎంపిటిసి భోగ వందన, గంగాధర్, డాకూరి వెంకటేశ్, గణేశు, ఎల్లయ్య, రామాంజనేయులు, బాలారాజు, భోజన్న, రఘుపతి, పుల్ల జగన్ గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసంలో వరసిద్ధి లింగేశ్వరస్వామి ని దర్శించుకోండి

**చిగురుమామిడి జూలై 29 (ప్రజామంటలు):** కోహెడ మండలం లోని గొట్ల



మిట్ట గ్రామంలో శ్రీ వరసిద్ధి లింగేశ్వర స్వామి దేవాలయంలో శివుడు లయకారుడు సృష్టిని నడిపే శివుడు భూలోకం మీద లింగ రూపంలో వెలసి మొక్కే భక్తులను అనుగ్రహిస్తున్నాడు గోట్లమిట్ట గ్రామంలో వరం శివుడం లింగముగా వెలసి భక్తుల చేత పూజలు అందుకుంటున్నాడు సంతానం లేని వారికి సంతానాన్ని వివాహం కాని వారికి వివాహములు ఈ విధముగా భక్తులకు కోరుకున్న కోరికలను తీరుస్తూ భక్తుల పాలిటి కొంగు బంగారంగా నిలుస్తున్నాడు. కావున భక్తులు ఈ శ్రావణమాసంలో గొట్లమిట్ల గ్రామములో వెలసిన మహా శివుడు లింగమును అర్చనలు, అభిషేకాలు, జలాభిషేకాలు చేసుకొను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని ఆ పరమశివుని యొక్క అనుగ్రహమును పొందగలరని కోరుచున్నాము. దేవాలయం వచ్చే భక్తులకు దేవాలయ కమిటీ వారు అన్ని సదుపాయాలు సమకూర్చారు శివ భక్తుడు వట్టిపల్లి రాజిరెడ్డి తెలియజేశారు.

## ఎన్టీవీ జర్నలిస్టు, జమీర్ కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం చేసిన గల్ఫ్ టీడిపి ఎన్నారై సెల్

**జగిత్యాల జూలై 29 (ప్రజామంటలు):** ఇటీవలే న్యూస్ కవరేజీకి వెళ్లి వరదల్లో కొట్టుకుపోయి ప్రాణం కోల్పోయిన జగిత్యాల ఎన్టీవీ ప్రతినిధి



జమీర్ కుటుంబానికి గల్ఫ్ టీడీపీ ఎన్నారై సెల్ మానవతా దృక్పథంతో తనవంతు సహాయాన్ని అందించింది. జమీర్ అకాల మరణంతో అతని కుటుంబం రోడ్డున పడిందనే సమాచారాన్ని అందుకున్న గల్ఫ్ టీడీపీ ఎన్నారై సెల్ అధ్యక్షులు రావి రాధాకృష్ణ, సౌదీ అరేబియా టీడీపీ ఎన్నారై సెల్ బాధ్యులు ఖాలిక్ సైఫుల్లాలు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం నాడు లోవర్ ట్యాంక్ బండ్ లోని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయుడబ్ల్యుజె) కేంద్ర కార్యాలయంలో జమీర్ తల్లి బషీర్ బీ, పిల్లలు సఫీయాన్, సారా సద్దాఫ్ లకు అందించారు. మానవతా దృక్పథంతో జర్నలిస్ట్ జమీర్ కుటుంబానికి ఆర్థిక సహకారం అందించిన టీడీపీ గల్ఫ్ ఎన్నారై సెల్ బాధ్యులను టీయుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విరాహత్ అలీ, ఐజేయూ జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డిలు అభినందించారు.

## ఇంటింటికీ మొక్కలు పంపిణీ

**కథలాపూర్ జూలై 29 (ప్రజామంటలు):** పెగ్గెర్ల గ్రామంలో సర్పంచ్ జవిడి ప్రతాప్ రెడ్డి శుక్రవారం ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం. నరహరి, కార్యదర్శి అరుణ, మహిళలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

### 3 వ రోజుకి చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

**సికింద్రాబాద్ జులై 29 (ప్రజామంటలు):** ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పీ. సంఘాలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం మూడో రోజుకు చేరుకున్నాయి. సికింద్రాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేసున్న దీక్షలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ సనత్ నగర్ ఇంచార్జీ టీవీ.వాసుదేవ్ , బి.శ్రీను, వీఎస్.రాజు, ఏ.విష్ణు, వినోద్, గోపాల్, కరుణాకర్ లు పాల్గొన్నారు. ఈసందర్భంగా సనత్ నగర్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జీ టీ.వీ. వాసుదేవ్ మీడియాతో మాట్లాడుతూ.... కేంద్రంలోని బీజేపీ సర్కార్ లోని సీనియర్ నేతలు గత కొన్ని ఏండ్లుగా ఎమ్మార్పీఎస్ డిమాండ్ కు అనుకూలంగా మాట్లాడి, ఇప్పుడేమో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, మాట తప్పిన నాయకులకు ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. పార్లమెంట్ లో ఏబీసీడీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టే వరకు తమ ఉద్యమం ఆగదన్నారు.



## వీఆర్ఏల ధర్నాకు సి.పి.ఐ. మద్దతు

**ఎల్కతుర్తి జులై 29 (ప్రజామంటలు):** నేటికీ నాలుగవ రోజు ధర్నాఅయినా ప్రభుత్వం ఏ రకంగా స్పందించకపోవడం సిపిఐ నాయకులు వీఆర్ఏలు పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది. ఇప్పటికైనా కెసిఆర్ ముఖ్యమంత్రి వీఆర్ఏల బాధలను పెద్ద మనసు చేసుకొని తగు న్యాయం చేయాలని విఆర్ఏలు కోరడమైనది. వీరికి సంఘీభావం తెలుపుతూ మండల సిపిఐ పార్టీ నాయకులు కోరడమైనది ఎమ్మార్వో ఆఫీస్ నందు వీఆర్ఏలు పని చేయకపోవడం వలన స్కూళ్లకు కాలేజీలకు వెళ్లే పిల్లలకు సర్టిఫికెట్లు అందక ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు. వీఆర్ఏల ప్రెసిడెంట్ వలబోజు విష్ణుమూర్తి మాట్లాడుతూ.... మాకు న్యాయం జరిగే వరకు ఎన్ని రోజులైనా పోరాడతామని అన్నారు. ఇందులో గుండెల్ని కుమార్, ఉపేందర్ నరసింహులు, బి. రవీందర్, రాణి, మల్లిక, కే. స్వాతి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



## వెంకిర్యాలలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**జనగామ జూలై 29 (ప్రజామంటలు):** జనగామ జిల్లా వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలో పూర్వ విద్యార్థులచే 103 మంది విద్యార్థులకు తల్లం లక్ష్మి, కాసాని ఉపేందర్ యాదవ్ సౌజన్యంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు ఇతర స్టేషనరీ సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు దూదల రమేష్ అధ్యక్షతన సమావేశం జరుగ గా పలువురు మాట్లాడుతూ. ... తాము చదువుకున్న పాఠశాల ఋణం తీసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని, పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంతో తోడ్పడితే జీవితాంతం గుర్తు పెట్టుకోవడమే కాకుండా వారు ఉన్నత స్థానాలకు ఎదిగిన తర్వాత ఎంతోమంది పేదలను ఆదుకోవడానికి ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కీర్తి లక్ష్మీ నరసయ్య, విద్యా కమిటీ చైర్మన్ తాళ్లపల్లి అశోక్ గౌడ్, తల్లం లక్ష్మి, కాసాని ఉపేందర్ యాదవ్, కీర్తి వెంకటేష్, గుర్రపు నవీన్, ముంజ ప్రకాష్ గౌడ్, దుర్గం శివకుమార్ ఉపాధ్యాయులు లలిత, భాగ్యలక్ష్మి, విద్యా రాణి, జగదాంబ, ఆయాలు ఎల్లేంద్ర, పాల్గొన్నారు.



## అధ్వాన్నంగా ఉన్న మధ్యాహ్న భోజనం

**తరిగొప్పుల జూలై 29 (ప్రజామంటలు):** బడి పిల్లల ఆకలి తీర్చడంలోనూ నిర్లక్ష్యం చోటు చేసుకుంటోంది. మధ్యాహ్న భోజనం వండిపెట్టే నిర్వాహకుల నిర్లక్ష్యమా? బాధ్యులను అప్పగించినవారి నిర్లక్ష్యమా? వారు సక్రమంగా అమలు చేయడం లేదు. పాఠశాలలో విద్యార్థులకు అందించే భోజన సదుపాయాన్ని సద్వినియోగము పరచడం లేదు. అయితే ఈ మధ్యాహ్న భోజన పథకంలో తరిగొప్పుల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నేడు అనగా శుక్రవారం కూరగాయలు, అన్నం, కోడి గుడ్డు అందించవలసి ఉండగా సాంబార్ కోడి గుడ్డు, అన్నంతో సరిపెట్టారు. అలాగే వంటకాలు కూడా రుచించకరంగా లేకపోవడంతో విద్యార్థులు ఇంటి వద్ద నుంచి కూరలు తెచ్చుకుని వచ్చి భోజనం చేస్తున్నామన్నారు. ఇదేమిటని హెల్పర్స్ ని అడగగా నిత్యవసర సరుకుల ధరలు పెరగడం వలన బిల్లుల జాప్యంతో చాలీ చాలని వంటలు వండుతున్నామని సమాధానం ఇచ్చారు. ఇంత జరుగుతున్నా కానీ ఉన్నతాధికారులు చర్య తీసుకోకపోవడం గమనార్హం. విద్యార్థుల ఇలాంటివి మరలా పునరావృతం కాకుండా చొరవ తీసుకోవాలని ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకుంటున్నారు.



## డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**మెట్ పల్లి జులై 29 (ప్రజామంటలు):** మెట్ పల్లి లో మున్సిపల్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో వెల్లుల్ల రోడ్డు ఇరువైపులా నూతన డ్రైనేజ్ నిర్మాణ పనులు కోసం టియుఎఫ్ఐడిసి నిధుల నుండి ఒక కోటి 50 లక్షలతో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నూతన పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మన నియోజకవర్గంలో అత్యధిక నిధులు మంజూరు అయ్యాయని రెండు మునిసిపాలిటీలో అన్ని వార్డులలో అభివృద్ధి చెందుతుందని నెల చివరి కల్లా మిషన్ భగీరథ పనులు పూర్తి అవుతాయని అదే విధంగా మిషన్ భగీరథ పనుల కోసం తవ్విన రోడ్ల గుంతలను పూడ్చి వేయడం జరుగుతుందని వెల్లుల్ల రోడ్డు ఇరువైపులా డ్రైనేజ్ నిర్మాణం వల్ల నీటి ప్రవాహం ఊరు చివరికి వెళుతుందని ఇక్కడ కూరగాయలు వారికి మార్కెట్ దుకాణ సముదాయడానికి ఇబ్బందులు తొలగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానా వేణి సుజాత సత్యనారాయణ,వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కమిషనర్ సల్వాది సమ్మయ్య, కౌన్సిలర్స్ మన్నే ఖాన్, లంక గంగాధర్,



బంగారు కాళ్ళ కిషోర్, అంగడి పురుషోత్తం, కో ఆప్షన్ మార్గం గంగాధర్, డిఈ రాజ్ కుమార్, ఏఈ అరుణ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితర నాయకులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ పితామహుడు నకారా వర్ధంతి వేడుకలు

**జగిత్యాల జూలై 29 (ప్రజామంటలు):** రాజ్యాంగ బద్ధమైన పెన్షన్ హక్కును కాపాడుకోవడమే పెన్షనర్స్ పితామహుడు నకారాకు పెన్షనర్లు ఇచ్చే ఘన నివాళులని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం పెన్షనర్స్ పితామహుడు దరం స్వరూప్ నకారా వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా టీ ఎన్జీవోల సమావేశ మందిరంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయుడి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా 16 మంది పేదలకు నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... పెన్షన్ భాధితుడైన నకారా మరికొందరు భాధితులతో కలిసి సుప్రీంకోర్టులో రాజ్యాంగం లోని ఆర్టికల్ 32 కింద రిట్ పిటిషన్ దాఖలు చేశారని, ఆ మేరకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారమే 1982 న చారిత్రాత్మక తీర్పు వెలువడిందన్నారు. ఆ తీర్పు ప్రకారమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ మంజూరు పాటించాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జీ.ఓ. నెంబర్. 87 తేదీ. 25-5-1998 మేరకు ఈ తేదీకి ముందు పదవీ విరమణ చేసిన వారికి ఒక రకంగా, తర్వాత రిటైర్ అయిన వారికి ఒక రకంగా పెన్షన్ ఉండరాదని పెన్షనర్స్ కు అనుకూలంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమహనీయుడు జయంతిని డిసెంబర్ 17 ను దేశ వ్యాప్తంగా పెన్షనర్స్ దినోత్సవంగా జరుపు కుంటున్నారని కొనియాడారు. 2009 జులై 29 న పోరాట యోధుడు గానే తుది శ్వాస విడిచారని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం



విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షులు రఘుపతి, పి.సి. హన్మంత్ రెడ్డి, నాయకులు ప్రకాష్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, మల్యాల అధ్యక్షుడు ఎం.డి. యాకూబ్, మెట్ పల్లి అధ్యక్షుడు రాయల్, జిల్లా, వివిధ యూనిట్ల ప్రతినిధులు అలిశెట్టి ఈశ్వరయ్య, సత్యనారాయణ, అశోక్ రావు, మనోహర్, హన్మాండ్లు, రాజ్ మోహన్, సైఫోద్దీన్, గంగారాం, కరుణ, విజయ లక్ష్మి, వేణు గోపాల్ రావు, ఉప్పుగండ్ల మురళి, తదితరులు పాల్గొన్నారు.

# పలు అబివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా. రాజయ్య

**చిల్పూర్ జులై 29 (ప్రజామంటలు):** చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్. తాటికొండ రాజయ్య పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. గ్రామంలో ఎమ్మెల్యే సిడిఎఫ్ నిధుల నుండి రూ. 5 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఎస్సి కమ్యూనిటి హాల్ అంబెడ్కర్ భవన్ ప్రహరి గోడ నిర్మాణానికి మాజీ





మండల అధ్యక్షులు గుర్రపు వెంకటేశ్వర్లు మరియు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రంగు రమేష్ మరియు మార్కెట్ డైరెక్టర్ రంగు హరీష్ ల ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రహరి గోడ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం అంబెడ్కర్ కార్యాలయం ప్రాంగణంలో సర్పంచ్ కేసిరెడ్డి ప్రత్యుష మనోజ్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్. తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గణపురం నియోజకవర్గానికి వస్తే 67 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి కలిగి 8 ఫ్లైఓవర్ బ్రిడ్జిలు అంతేకాకుండా ధర్మసాగర్, గణపురం, గండిరామారం, చిటకోడూరు, ఉప్పుగల్లు, అశ్వారావు పల్లి మరియు నవాబుపేట రిజర్వాయర్లు లాంటి 8 రిజర్వాయర్లు కలిగిన నియోజకవర్గం అని తెలిపారు. అందులో అశ్వారావుపల్లి చిటకోడూరు మరియు నవాబుపేట రిజర్వాయర్ లతో రానున్న రోజుల్లో లింగాల గణపురం మండలం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. శ్రీపతిపల్లి గ్రామానికి 10 మందికి దళితబంధు ఇస్తానని తెలిపారు. అదేవిధంగా ఇండ్లు లేకుండా ఉండి ఇండ్లు కట్టుకొనుటకు ఇంటి స్థలం ఉండి ఇందిరమ్మ ఇండ్లు రానివారికి ఈ గ్రామానికి 33 ఇండ్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. కొత్తగా ఇవ్వబోయే ఇండ్లు కూడా మహిళల పేరిట మంజూరు చేస్తామని తెలిపారు. కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలతో కలిసి స్థానిక అంబెడ్కర్ భవన్ లో ఎమ్మెల్యే డా. రాజయ్య సహపంక్తి భోజనం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, కమిటీ డైరెక్టర్లు, ముఖ్య నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ ల నిరవధిక సమ్మెకు బీజేపీ, బిజేవైఎం సంఘీభావం

**కోరుట్ల జూలై 29 (ప్రజామంటలు):** కోరుట్ల రెవెన్యూ డివిజన్ ఆఫీస్ ముందు టీఎస్ వీఆర్ఏ జేఏసీ వాళ్లు తలపెట్టినటువంటి నిరవధిక సమ్మెకు కోరుట్ల భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షుడు చిరుమల్ల ధనుంజయ్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేశ్ ఆధ్వర్యంలో వారికి సంఘీభావం, తెలిపారు. నాయకులు మాట్లాడుతూ... వీఆర్ఏల యొక్క సమస్యలు పరిష్కరించాలని వారికి వెంటనే పేస్కేలు అమలు చేయాలని మరియు వారికి వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. వీఆర్ఏలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు వారి ఉద్యోగాలు సైతం వదిలిపెట్టుకొని పోరాటం చేశారని అలాంటి వీఆర్ఏలను విస్మరిస్తే ఊరుకునేది లేదని తెలిపారు కాబట్టి వీఆర్ఏల యొక్క సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి జీవో పాస్ చేయవలసిందిగా డిమాండ్ చేశారు లేని యెడల బిజెపి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటూ వారి న్యాయమైన డిమాండ్ ల కొరకు పోరాటం చేస్తుందని న్యాయం జరిగే వరకూ ఆపేదే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు పూదరి అరుణ గారు,జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బద్ధం గంగాధర్ గారు బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మోలుమురి రాజ్ మురళి, బిజేవైఎం జిల్లా కార్యదర్శి సాడిగే మహేశ్, ఎం.ఏ. అక్మల్, ఎర్ర రాజేందర్, కలాల సాయి చంద్, ఓం ప్రకాష్ బిజేవైఎం పట్టణ



అధ్యక్షులు టకూరు ప్రవీణ్ సింగ్, ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, గొనెల రాజశేఖర్, ఐటి సెల్ నాయకులు ఇట్యాల నవీన్, రుద్ర విఘ్నేష్, కంతం శ్రీనివాస్, దమ్మా సంతోష్, రాగంశెట్టి సాయికృష్ణ, మగ్రిపెల్లి నవీన్, తదితర బీజేపీ, బిజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ప్రాంతాలు మున్సిపల్ పరిధిలో విలీనంపై పార్లమెంటు లో చర్చ


కంటోన్మెంట్ 29 జూలై (ప్రజామంటలు): దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర రక్షణ శాఖ పరిధిలో గల కంటోన్మెంట్ ప్రాంతాలు స్థానిక మున్సిపల్ పరిధిలో విలీనంపై పార్లమెంటులో శుక్రవారం నాడు చర్చలు జరిగాయని అందుకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ వికాస్ మంచ్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో శివసేన ఎంపి కృపాకర్ బాలాజీ తుమనే విలీనం విషయం లో అడిగిన ప్రశ్న అందుకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ జవాబు ఇస్తు దేశంలో ఉన్న 62 కంటోన్మెంట్ ప్రాంతాలు మున్సిపల్ పరిధిలో విలీనం అంశంపై చర్చలు జరుగుతున్నాయని,చర్చలు కొలిక్కి వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ వివరించారు. గత కొంత కాలం నుంచి సికింద్రాబాద్ కంటోన్మెంట్ వికాస్ మంచ్ విలీనం విషయంలో దేశ రాజధాని ఢిల్లీలో ధర్నా జరుపడం, సంబంధిత రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తోపాటు ఉన్నతాధికారులకు విజ్ఞప్తిలు చేయడం జరిగిందని, అలాగే దేశ వ్యాప్తంగా ఉన్న కంటోన్మెంట్ లో ఉన్న అనేక సంస్థలు ప్రజలు విలీనంపై పెద్ద ఎత్తున విజ్ఞప్తిలు చేయడం జరిగిందని వికాస్ మంచ్ అధ్యక్షుడు గద్దం ఏబుల్ ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్ బాబు తెలిపారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం, రక్షణ శాఖ కూడా చర్యలు ప్రారంభించడం హర్షదాయకమని సికింద్రాబాద్ కంటోన్మెంట్ వికాస్ మంచ్ నేతలు గద్దం ఏబుల్ సంకి రవీందర్ బాబు,ప్రభు గుప్త, శ్రీనివాస్ అంబల, ఫాసి, శివకుమార్, గిరి, కృష్ణ తెలిపారు. తెలంగాణలో ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ సివిల్ ఏరియా విలీనం విషయం లో రాష్ట్ర టీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర పట్టనాభి శాఖ మంత్రి కేటీఆర్ కూడా సుముఖంగా ఉన్నారని విషయం విధితమే అని కూడా గద్దం ఏబుల్,సంకి రవీందర్ బాబు పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వికాస్ మంచ్ నాయకులు స్వీట్ పంచుతూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్,ఎంపి కృపాల్ బాలాజీ కి కృతజ్ఞతలు తెలిపారు.

## 8వ రోజుకు చేరుకున్న ఎం.ఆర్.పి.ఎస్. దీక్షలు

**లింగాలఘనపురం జూలై 29 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల ఘనపురం మండల కేంద్రంలో పార్లమెంటు సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారం తో 8వ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా 8వరోజు దీక్షలకు విహెచ్ పి.ఎస్.గౌరవ అధ్యక్షుడు తిప్పారపు బాలయ్య హాజరై పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ నియోజకవర్గ



ఇన్చార్జ్ సందేన రవీందర్ మాదిగ,ఎం.ఎస్.ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, బుడిగజంగాల నాయకులు సిరిగిరి జాలయ్యా, ఎం.ఎస్. పి,ఎం.ఆర్.పి.ఎస్,ఎం.ఎస్.ఎఫ్ నేతలు ప్యాట ముత్తయ్య మాదిగ, గట్టగళ్ల విష్ణు మాదిగ, ప్యాట భాస్కర్ మాదిగ, తిప్పారపు లక్ష్మీ మాదిగ, సందేన ఆంజనేయులు మాదిగ, లక్కపల్లి భాస్కర్, గట్టగళ్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



**కరీంనగర్ లోని 11 వ డివిజన్ కట్ట రాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ సేవా ఇస్లావత్ సందర్శించారు. ఐసిడిఎస్ శాఖ ఏర్పాటు చేసిన పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమంలో వికలాంగ కిశోర బాలికలకు ప్రభుత్వం అందించే ఆరు రకాల వస్తువులతో కూడిన పోషకాహార కిట్స్ అందజేసిన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సయ్య**

## జనగామ బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో మూడవ విడత ప్రజా సంగ్రామ యాత్రపై చర్చ

**జనగామ జూలై 29 (ప్రజామంటలు):** జనగామ బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో మూడవ విడత ప్రజా సంగ్రామ యాత్ర గురించి



సమావేశం ఏర్పాటు చేశారు. బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి స్మృతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రెండవ తారీఖున యాదగిరిగుట్ట లో ప్రారంభంగానున్న మూడవ ప్రజా సంగ్రామ యాత్రకి జనగామ జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో బిజెపి శ్రేణులను పాల్గొనడానికి సన్నద్ధమవుతున్నారు. జనగామ జిల్లా నుండి 4000 బిజెపి కార్యకర్తలు రావడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దశమంత రెడ్డి తెలిపారు. గ్రామ గ్రామాన బిజెపి కార్యకర్తలు ఉత్సాహంతో ఉన్నారని, నూతనంగా బిజెపిలో చేరడానికి ఎంతో మంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇన్చార్జి పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. విలన్ రెడ్డి, విద్యా సాగర్ రెడ్డి, ఉడుగుల రమేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బెజడి బీరప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, కర్రె శ్రీనివాస్ రెడ్డి, శివరాజ్ యాదవ్, ప్రేమలత రెడ్డి, ఓట్ల శ్రీనివాస్, హరిచంద్ర గుప్తా, పెద్దోజు జగదీష్, మైపాల్, ముక్కస్వామి వారణాసి పవన్ శర్మ, రాజు నాయక్ పాల్గొన్నారు.

## జనగామ మండలాన్ని రెండు మండలాలుగా ఏర్పాటు చేయాలి

### జెఏసి కన్వీనర్ మంగళంపల్లి రాజు

**జనగామ జూలై 29 (ప్రజామంటలు):** జనగామ మండలాన్ని రూరల్,అర్బన్ రెండు మండలాలుగా ఏర్పాటు చేయాలని జనగామ జెఏసి కన్వీనర్ మంగళంపల్లి రాజు శుక్రవారం జనగామలో ఒక ప్రకటన విడుదల చేశారు. జనగామ మండలం జిల్లా కేంద్రం అయినందున లక్షా యాభై వేల వరకు జనాభా ఉండి పోలీసు అధికారులకు, ప్రభుత్వ ఉద్యోగులకు అధిక పని భారం అవుతుందని, ప్రజలకు పనులు కాక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, జనగామ జిల్లా కేంద్రాన్ని "జనగామ అర్బన్, జనగామ రూరల్ మండలాలు" గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లా ఏర్పాటు 13 మండలాలతో ఏర్పడగా, మన జిల్లా నాయకుల అసమర్థత వల్ల గుండాల మండలం యాదాద్రి జిల్లాలో కలిపి 12 మండలాల చిన్న జిల్లా చేశారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ వారంలో సీఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా 14 మండలాలు చేసిన మన జిల్లా నాయకులలో ఒక్కరు కూడా జనగామ జిల్లాలో మండలాలు పెంచాలన్న ఆలోచన చేయలేదని, జనగామ జిల్లాలో మరో 4 మండలాలు చేసే అవకాశం ఉన్నా చేయాలన్న ప్రయత్నం జరగలేదని, కొత్త మండలాల ప్రయత్నాలు కొనసాగించాలని కోరారు.



## ఆగస్ట్ 2న జిల్లాలోని జీవ వైవిధ్య యాజమాన్య కమిటీలకు ఒక్క రోజు అవగాహన

**జనగామ జూలై 29 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆగస్ట్ 2న జిల్లాలోని జీవ వైవిధ్య యాజమాన్య కమిటీలకు ఒక్కరోజు అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనగామ పట్టణ జీవ వైవిధ్య యాజమాన్య కమిటీ చైర్మన్ పోకల జమున కోరారు. శుక్రవారం జనగామ మున్సిపల్ చైర్మన్ కార్యాల యంలో ఎర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆగస్టు 2వ తేదీ మంగళవారం 11 గంటలకు క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరపడానికి మండలి నిర్ణయం తీసుకుందని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచ్ లు పాల్గొంటారని జమున తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా డిబిసి ఎ. లక్ష్మీ, యాజమాన్య కమిటీ సభా కార్యదర్శి పెర్ని స్వరూప, సభ్యులు వాంకుడోతు అనిత, మల్లవరం అరవింద్ రెడ్డి,పానుగంటి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



## చేల్పూరి వినయ్ కి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి

**చిగురుమామిడి జూలై 29 (ప్రజామంటలు):** పంచాయతీరాజ్



ఆధ్వర్యంలో రాత పరీక్ష మరియు డ్రాయింగ్ పోటీలు జిల్లా పరిషత్ కార్యాలయం కరీంనగర్ లో నిర్వహించారు. జిల్లా ప్రథమ బహుమతి చిగురుమామిడి మండలం ఇందుర్తి జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన చేల్పూరి వినయ్ జిల్లా స్థాయి అధికారులతో బహుమతి అందుకోవడం జరిగింది జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి రావడం పట్ల గ్రామ సర్పంచ్ అందే స్వరూప స్వామి, ఎంపీటీసీ అందే స్వప్న చిన్నస్వామి, ఉప సర్పంచ్ తోట సతీష్, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు, కార్యదర్శి వెంకటరమణారెడ్డి, కరోబార్ విద్యార్థి తండ్రి చెల్పూరి శంకరాచార్ ,వార్డు సభ్యులు విష్ణు, డాక్టర్ శ్రీను, పుల్లయ్య లు విద్యార్థిని అభినందించారు.

## హెూటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

**జగిత్యాల జూలై 29 (ప్రజామంటలు):** కరీంనగర్ రోడ్ లో ఉన్న హెూటల్ ను ఆకస్మిక తనిఖీ చేసి, అన్ హైజీన్ ఫుడ్, ప్లాస్టిక్ సీజ్ చేసి రూ.లు 20,000/- జరిమానా విధించడం జరిగినది. ఈ సందర్భముగా కమిషనర్ మాట్లాడుతూ.... పట్టణములో హెూటల్స్ మరియు ఇతర వాణిజ్య వ్యాపారులు అందరూ తిను బండారాలు అన్ని నిబంధనల మేరకు నిర్వహించాలని, షాపులలో శానిటేషన్ బాగా నిర్వహించాలని లేని యెడల రూల్స్ ప్రకారము చర్యలు తీసుకొనబడునని తెలిపారు. వీరి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ బాల యెళ్ళం, అధికారులు రాము, అశోక్, చంద్రశేఖర్ మరియు సిబ్బంది ఉన్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com